News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :116 | ఖమ్మం | గురువారం, జూన్ 12, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# చంద్రబాబు అనే నేను...

## ముఖ్యమంత్రిగా 4వ సారి ప్రమాణస్వీకారం చేసిన టీడీపీ చీఫ్

- అంగరంగ వైభవంగా కొలువుదీరిన 'కూటమి'
- అతిరథ మహారథుల సమక్షం..
- అభిమానుల ఆనంద సందోహం..
- ఆద్యంతం అంగరంగ వైభవం!
- నవ్యాంధ్రలో నవ శకం ఆరంభం!

ఎల్లెడలా ఉల్లాసం... ఉత్సాహం... భావోద్వేగభరిత వాతావరణం నడుమ కొత్త సర్కారు కొలువు తీరింది. 'నారా చంద్రబాబు నాయుడు అనే నేను...' అనే మాటతో సంబరం అంబరాన్నంటింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు... జనసేన అధిపతి కొణిదెల పవన్ కల్యాణ్ సహా 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

## పవన్ కల్యాణ్ అనే నేను..

- ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పవన్ ప్రమాణం
- చప్పట్లు, కేకలతో మార్మోగిన సభా ప్రాంగణం
- వేదికపైనే చిరంజీవికి పవన్ పాదాభివందనం

సీకే న్యూస్ హైదరాబాద్ :"కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారత దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని, ఆంధ్రప్రదేశ్ మంత్రిగా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంత:కరణశుద్ధితో నిర్వహిస్తానని ప్రమాణం చేస్తున్నాను" అంటూ జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రమాణం చేశారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ కేసరపల్లి సభావేదికపై పవన్ తో ప్రమాణం చేయించారు. కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను.. అంటూ పవన్ పలకగానే ఆయన అభిమానులు,

వివరాలు 2లో..

## హైదరాబాద్ పరిధిలో 86 స్కూల్ బస్సులు సీజ్

### రవాణా శాఖ తనిఖీల్లో ఫిట్‌నెస్,

- పర్మిట్లు లేని వాహనాల గుర్తింపు
- తనిఖీలకు ప్రత్యేక బృందాల ఏర్పాటు
- డ్రైవర్ల అనుభవం, అర్హత పరిశీలన



సీకే న్యూస్ హైదరాబాద్ : ఫిట్‌నెస్, అనుమతి పత్రాలు లేని స్కూల్ బస్సులపై రవాణా శాఖ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో బుధవారం విద్యార్థులను స్కూళ్లకు చేరవేస్తున్న బస్సులను ఆపి విస్తృత స్థాయిలో తనిఖీ చేశారు. పదుల సంఖ్యలో బస్సు లు ఫిట్‌గా లేవని, ఇంకొన్నింటికి అనుమతి లేదని, మరికొన్నింటిని పన్ను చెల్లించకుండా తిప్పుతున్నారని గుర్తించారు. హైదరాబాద్ జిల్లాలో 25, రంగారెడ్డిలో 46, మేడ్చల్‌లో 15 మొత్తం 86 బస్సులు సీజ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 23 వేలకు పైగా ఉన్న స్కూల్ బస్సుల్లో ఇప్పటి వరకు సగం బస్సులకు కూడా యాజమాన్యాలు ఫిట్‌నెస్ పరీక్షలు చేయించలేదని తెలిసింది. ఫిట్‌నెస్, పర్మిట్లపై ఆయా జిల్లాల్లో రవాణా

వివరాలు 2లో..

# కువైట్‌లో భారీ అగ్ని ప్రమాదం

## 50 మంది భారతీయుల దుర్మరణం

- మరో 35 మందికి గాయాలు.. వారిలో ఏడుగురి పరిస్థితి విషమం
- మృతులంతా మలయాళీ, తమిళులే.. అందరూ ఎన్‌బీటీసీ కార్మికులే
- ఆరంతస్తుల భవనంలో తెల్లవారుజామున వ్యాపించిన మంటలు
- గ్యాస్ లీకేజీతోనే అగ్నిప్రమాదం
- నిద్రలోనే అనంత లోకాలకు 35 మంది
- చికిత్స పొందుతూ 15 మంది మృతి
- మునిసిపాలిటీ అధికారుల సస్పెన్షన్
- ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు 2 లక్షలు
- కువైట్‌కు కేంద్ర మంత్రి కేవీ సింగ్
- తెలుగు వారంతా క్షేమం



సీకే న్యూస్ హైదరాబాద్ : పొట్టకూటి కోసం దేశం కాని దేశం వెళ్లి.. భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకునేందుకు రేయింబవళ్లు కష్టపడి పనిచేసే ఆ కార్మికుల ఊపిరి ఆగిపోయింది. కాయకష్టం చేసి, ఆదమరిచి సేదతీరుతున్న వారిలో 35 మంది భారీ అగ్నిప్రమాదంతో నిద్రలోనే తిరిగిరాని లోకాలకు చేరుకున్నారు. పొగతో ఉక్కిరిబిక్కిరై కొందరు.. పైఅంతస్తుల నుంచి కిందకు దూకి తప్పించుకునే ప్రయత్నంలో మరికొందరు.. ఇలా 50 మంది గాయాలపాలవ్వగా వారిలో 15 మంది ఆస్పత్రిలో కన్నుమూశారు. క్షతగాత్రుల్లో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది. కువైట్‌లోని మంగఫ్ మునిసిపాలిటీ పరిధిలోని ఎన్‌బీటీసీ గ్రూప్ భవనంలో ఈ దారుణం చోటుచేసుకుంది. మలయాళీ అయిన కేజీ అబ్రహానికి చెందిన ఎన్‌బీటీసీ కంపెనీలో పనిచేసేవారంతా మలయాళీలు, తమిళులే..! వీరికి వసతి కల్పించేందుకు కువైట్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో భవనాలను నిర్మించారు. మంగాఫ్ నగరంలోని ఆరంతస్తుల భవనంలో సుమారు 196 మంది మలయాళీలు, తమిళులు నివసిస్తున్నారు. కువైట్‌లోని భారతీయులు ఈ భవనాన్ని 'మలయాళీ క్యాంపు'గా పిలుస్తారు. కువైట్ కాలమానం ప్రకారం బుధవారం

వివరాలు 2లో..

## 25 వేల పోస్టులను భర్తీ చేస్తామని కేవలం 11 వేలకే నోటిఫికేషన్ ఇచ్చారు

- ఇచ్చిన మాట ప్రకారం 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్
- పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి స్కూళ్లకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని సూచన




డీఎస్సీ ద్వారా 25 వేల పోస్టులు భర్తీ చే స్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభు త్వం కేవలం 11 వేల పోస్టుల కు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం 25 వేల ఉపాధ్యాయ

వివరాలు 2లో..

## బాధ్యులెవరినీ వదలం.. ఆధారాల కోసమే అఫిడవిట్ అడిగాం


- తప్పుగా ఫైల్ చేస్తే మాకు తెలుస్తుంది
- ఎవరేది చెప్పినా పక్కాగా రికార్డ్ చేస్తం
- కొందరు ఆఫీసర్లు ఔట్ ఆఫ్ స్టేషన్
- వాళ్లను కూడా విచారించాల్సి ఉంది
- అప్పటి సర్కార్ డెడ్ లైన్ పెట్టిందట
- అందుకే వేగంగా పనులు చేశామని ఏజెన్సీల ప్రతినిధులు చెప్పారు
- ఆదేశాలు ఇచ్చిన వాళ్లనూ పిలుస్తాం
- కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్

వివరాలు 2లో..



## నేడు సాయంత్రం 4.41 గంటలకు సీఎంగా బాధ్యతలు చేపట్టనున్న చంద్రబాబు

- ఏపీ ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబు
- ఈ సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల పయనం
- నేడు ఉదయం శ్రీవారి దర్శనం... మధ్యాహ్నానికి అమరావతి తిరిగి రాక
- సాయంత్రం సచివాలయానికి వెళ్లనున్న చంద్రబాబు
- మెగా డీఎస్సీపై తొలి సంతకం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై రెండో సంతకం



వివరాలు 2లో..

## తండ్రికి పాదాభివందనం చేసి ప్రమాణస్వీకారం చేసిన నారా లోకేశ్

- మంగళగిరి ఎమ్మెల్యేగా గెలిచిన నారా లోకేశ్
- ఏపీ క్యాబినెట్ మంత్రిగా నేడు ప్రమాణ స్వీకారం
- లోకేశ్ కు శుభాకాంక్షలు తెలిపిన మోదీ, అమిత్ షా, నడ్డా, గడ్కరీ

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేశ్ ఏపీ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబా బు ప్రమాణ స్వీకారం అనంతరం ఏపీ నూతన మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. నారా లోకేశ్ తండ్రి చంద్రబాబుకు పాదాభివం దనం



# అంగరంగ వైభవంగా ప్రమాణం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడి ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. దేశ ప్రధాని నరేంద్ర మోదీ సహా అనేక మంది ప్రముఖుల నడుమ కొత్త సర్కారు కొలువు తీరింది. గన్నవరం సమీపంలోని ఐటీ పార్క్ వద్ద ముఖ్యమంత్రి, మంత్రులచేత గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. బుధవారం ఉదయం 11.27 గంటలకు ప్రమాణ స్వీకారం ముహూర్తం! కానీ... ఆరు నిమిషాలు ఆలస్యంగా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాని మోదీ, జనసేన అధిపతి పవన్ కల్యాణ్ తదితర ప్రముఖులతో కలిసి చంద్రబాబు వేదికపైకి వచ్చారు. నిబంధనల ప్రకారం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ నిర్వహించారు. జాతీయ గీతాలాపన అనంతరం... చంద్రబాబుతో ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రారంభమైంది. "నారా చంద్రబాబు నాయుడు అనే నేను" అనగానే సభా ప్రాంగణం మొత్తం హర్షధ్వానాలతో దద్దరిల్లింది. అభిమానులు, ప్రజలు, కార్యకర్తలు కుర్చీల్లోంచి లేచి నిల్చుని చప్పట్లతో తమ ఆనందం వ్యక్తం చేశారు. ఆయన ప్రమాణ స్వీకారం పూర్తయేదాకా చప్పట్లు మోగుతూనే ఉన్నాయి. నందమూరి, నారా కుటుంబ సభ్యులు తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారు.

నందమూరి రామకృష్ణ మరింత పిడికిలి బిగించిన చెయ్యి పైకెత్తి తన ఉద్వేగం, ఉత్సాహం ప్రదర్శించారు. చంద్రబాబు గంభీరమైన స్వరం, గర్జన తరహాలో ప్రమాణ పాఠాన్ని చదివారు. కొన్ని పదాలను ప్రత్యేకంగా నొక్కి పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం చంద్రబాబు నేరుగా నరేంద్ర మోదీ వద్దకు వెళ్లి అభివాదం చేశారు. మోదీ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని భుజం తట్టారు. ఆ సమయంలో ఇటు ప్రధాని, అటు చంద్రబాబులో హుషారు, ఆనందం తొణికిసలాడాయి. అనంతరం గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ దంపతులకు చంద్రబాబు నమస్కారం చేశారు. అక్కడ నుంచి నేరుగా ప్రమాణస్వీకార కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు అమిత్ షా, నడ్డా, నితిన్ గడ్కరీ, చిరాగ్ పాశ్వాన్, అనుప్రియ పటేల్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, మెగాస్టార్ చిరంజీవి, తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ దంపతులు, ఇతర అతి?థులకు అభివాదం చేశారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని ప్రతి ఒక్కరూ కళ్లు అర్పకుండా చూశారు. "ఇదే కదా మేం కోరుకున్నది. ఈ క్షణం కోసమే వేచి ఉన్నది' అనే ఆనందం అందరిలో కనిపించింది.

**నారా లోకేశ్ అనే నేను...**

చంద్రబాబు, పవన్ తర్వాత నారా లోకేశ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన పోడియం వద్దకు రాగానే కార్యకర్తలు, నాయకులు హర్షధ్వానాలతో హోరెత్తించారు. ఆ సమయంలో లోకేశ్ సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్ చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నందమూరి, నారా కుటుంబ సభ్యులు ఉద్వేగంగా కనిపించారు. లోకేశ్ తర్వాత కింజరాపు అచ్చెన్నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. కొల్లు రవీంద్ర ప్రమాణ స్వీకార సమయంలో కాస్త హడావిడిగా కనిపించారు. గవర్నర్‌తో సంబంధం లేకుండా ఆయన ముందుగానే రాజ్యాంగ ప్రమాణ పత్రాన్ని చదవడం ప్రారంభించారు. దీంతో వెంటనే మైక్ కట్ చేశారు. ఆ తర్వాత గవర్నర్ అనుమతితో ప్రమాణం పూర్తి చేశారు. అనంతరం జనసేన పార్టీ ఎమ్మెల్యేల నాదెండ్ల మనోహర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ప్రశాంతంగా ప్రమాణ పత్రాన్ని చదివారు. ఆ తర్వాత మోదీ, చంద్రబాబుకు నమస్కారం చేశారు. పవన్ కల్యాణ్ ఆయనను ఆలింగనం చేసుకుని అభినందనలు తెలిపారు. ఆ తర్వాత... నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పి.నారాయణ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తర్వాత వరుసగా వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, ఎన్ఎండీ ఫరూక్, ఆనం రాంనారాయణ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, డోల బాల వీరాంజనేయులు, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, గుమ్మడి సంధ్యారాణి, బీసీ జనార్దన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. వీరంతా తెలుగులో 'దేవుడి సాక్షిగా' ప్రమాణస్వీకారం చేశారు. ఫరూక్ 'అల్లా సాక్షి'గా అని ప్రమాణం చేశారు. కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్ ఇంగ్లిషులో ప్రమాణం చేశారు. అనంతరం సవిత, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రతి ఒక్కరూ ప్రమాణస్వీకారం అనంతరం మోదీ, చంద్రబాబు, గవర్నర్ ఆశీర్వాదాలు తీసుకున్నారు.

**పవన్ ప్రమాణం...**

చంద్రబాబు అనంతరం ప్రాధాన్య క్రమంలో జనసేన అధిపతి పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. 'కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను' అంటూ పవన్ పలకగానే సభావేదిక మొత్తం ఒక్కసారిగా హోరెత్తింది. పదేళ్ల కష్టం, గత ఐదేళ్ల పోరాటానికి ఫలితం దక్కిందనే ఆనందం జనసైనికుల్లో తాండవించింది. కొన్ని నిమిషాలపాటు ఈలలు, కేరింతలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. ఆయన ప్రమాణ స్వీకారం పూర్తి చేసిన వెంటనే మోదీ వద్దకు వెళ్లి నమస్కారం చేశారు. అనంతరం గవర్నర్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు నమస్కారం చేశారు. పవన్ కల్యాణ్‌ను చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. అక్కడ నుంచి పవన్ నేరుగా విశిష్ట అతిథుల వద్దకు వెళ్లి అభివాదం చేశారు. వేదికపైనే ఉన్న తన అన్నయ్య మెగాస్టార్ చిరంజీవికి పాదాభివందనం చేశారు. తమ్ముడిని అన్నయ్య ఆప్యాయ ఆలింగనం చేసుకున్నారు. సభా ప్రాంగణంలో ఆసీనులైన 'మెగా ఫ్యామిలీ' మొత్తం ఈ క్షణాలను ఆనందంగా ఆస్వాదించింది.

# హైదరాబాద్ పరిధిలో 86 స్కూల్ బస్సులు సీజ్

- మొదటి పేజి తరువాయి

శాఖ అధికారులు లేఖలు రాసినా యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో రవాణా శాఖ ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేసింది. హైదరాబాద్ జిల్లాలో జాయింట్ కమిషనర్ సీ రమేష్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో డిప్యూటీ కమిషనర్ మామిడ్ల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. హైదరాబాద్ జిల్లాలో 19 బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేదని, మరో ఆరు బస్సులకు పన్ను చెల్లించలేదని, అనుమతి లేదని రమేష్ తెలిపారు. ఇక ముందు కూడా తనిఖీలు కొనసాగుతాయని చంద్రశేఖర్‌గౌడ్ చెప్పారు. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు రోడ్లపైకి రావొద్దని, 60 యేళ్లలోపు వయస్సు ఉండి, అర్హత ఉన్న వారినే డ్రైవర్లుగా నియమించాలని సూచించారు. పన్ను చెల్లించని బస్సులకు త్రైమాసికం ముగింపు నెల కావడంతో పెనాల్టీగా రెట్టింపు పన్ను విధించామని ఉప్పల్ ఆర్టీవో వాణి తెలిపారు.

**కాలంచెల్లిన వాహనాలూ..!**

గ్రేటర్‌లోని మూడు జిల్లాల్లో అధికారిక లెక్కల ప్రకారం 12,631 విద్యా సంస్థల బస్సులున్నాయి. ఇప్పటివరకు 9,578 బస్సులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకోగా మరో 2,873 వాహనాలు ఇప్పటి వరకు దరఖాస్తు చేయలేదు. 8 వాహనాల దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు.

# కువైట్‌లో భారీ అగ్ని ప్రమాదం

- మొదటి పేజి తరువాయి

తెల్లవారుజామున 4.45 గంటల సమయంలో ఎన్‌బీటీసీ కార్మికులు నివసించే భవనం గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న వంటగదిలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. వంటగదిలో ఉన్న గ్యాస్ సిలిండర్లు పేలడంతో.. క్షణాల్లో మంటలు పైఅంతస్తులకు వ్యాపించాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఉదయం 6 గంటల వేళ మంటలు అదుపులోకి వచ్చాయి. ఘటనాస్థలిలో 35 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, అగ్నిప్రమాదం నుంచి తప్పించుకునేందుకు పైఅంతస్తుల నుంచి కిందకు దూకి గాయాలైన వారు, దట్టమైన పొగతో శ్వాస ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారు.. ఇలా మొత్తం 50 మందిని అల్-అదాన్, అల్-ఫర్వానియా, అల్-అమీరి, అల్-ముబారక్, అల్-జాబెర్ ఆస్పత్రులకు తరలించినట్లు ఆయన వివరించారు. వీరిలో 15 మంది మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. మిగతా 35 మంది క్షతగాత్రులకు అత్యవసర చికిత్సలు అందజేస్తున్నట్లు వివరించారు. బాధితుల్లో చాలా మంది దట్టమైన పొగను పీల్చడం వల్ల మరణించినట్లు వైద్య అధికారులు ప్రకటించారు. కువైట్‌లోని భారత రాయబారి ఆదర్శ్ స్వైకా సంఘటనాస్థలిని సందర్శించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులతో మాట్లాడారు. బాధితుల కుటుంబ సభ్యులు ఎంబసీ హెల్ప్‌లైన్ o965 65505246ను సంప్రదించవచ్చన్నారు.

**మోదీ, జైశంకర్ దిగ్భ్రాంతి**

కువైట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో భారతీయులు మృతిచెందడం పట్ల ప్రధాని మోదీ, విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "పరిస్థితిని సమీక్షిస్తున్నాం. కువైట్‌లోని భారతీయ రాయబార కార్యాలయ అధికారులు సంఘటనాస్థలికి చేరుకున్నారు" అని పోస్టు చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ప్రధాని ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. భారీ ప్రాణనష్టం జరిగిన నేపథ్యంలో విదేశాంగ శాఖ సహాయ మంత్రి కృతి వర్ధన్ సింగ్ హుటాహుటిన కువైట్‌కు బయలుదేరారు. మృతదేహాలను త్వరితగతిన భారత్ తరలించేందుకు ఆయన చొరవ తీసుకుంటారని తెలుస్తోంది.

**తెలుగు వారంతా క్షేమమే**

తమకు ఉన్న ప్రాథమిక సమాచారం ప్రకారం అగ్నిప్రమాద మృతుల్లో తెలుగు వారెవరూ లేరని ఎన్నారై టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ సభ్యుడు, యునైటెడ్ తెలుగు ఫోరం కన్వీనర్ వెంకట్ కోడూరి 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. "ప్రమాదం జరగ్గానే మనవాళ్లు ఉన్నారా? అనే అంశంపై ఆరా తీశాం. ఎన్‌బీటీసీ భవనం చుట్టుపక్కల నివసించే తెలుగువారిని ఆరా తీస్తే.. మృతుల్లో మలయాళీలు, తమిళులే ఉన్నట్లు చెప్పారు. కువైట్ అధికారిక వర్గాలు విడుదల చేసిన పేర్లలో, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిలో తెలుగువారు ఎవరూ లేరని స్పష్టమవుతోంది" అని ఆయన వివరించారు. అయితే, బుధవారం కడపటి వార్తలందేసరికి మృతుల్లో 21 మంది పేర్లను ప్రకటించారు. వారిలో ఒకరు ఏపీకి చెందిన వారు కావొచ్చని అనుమానిస్తున్నారు. మృతుల్లో ఎక్కువ మంది మలయాళీలు కావడంతో కేరళలో విషా?ధ ఛాయలు అలుముకున్నాయి. కాగా, కువైట్‌లోని మలయాళీ సంఘాలు మృతులు, క్షతగాత్రుల కుటుంబ సభ్యులను సంప్రదించేందుకు ఈ కింది హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేశాయి.

# పెదనాన్న... అంటూ నారా రోహిత్ రాసిన లేఖ వైరల్

ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేయడంపై ఆయన సోదరుడి కుమారుడు, టాలీవుడ్ కథానాయకుడు నారా రోహిత్ స్పందించారు. పెదనాన్న అంటూ లేఖ రాసి సోషల్ మీడియాలో పంచుకున్నారు. "ఆల్ ది వెరీ బెస్ట్ పెదనాన్న" అంటూ విషెస్ తెలిపారు.

"పెదనాన్న... గత నాలుగున్నర దశాబ్దాలుగా మీరు రాజకీయాలలో ఉన్నారు. ఎన్నో ఒడిదుడుకులను చూశా రు... తట్టుకున్నారు... ఆత్మవిశ్వాసంతో నిలబడ్డారు. కానీ గత ఐదేళ్ల కాలంలో ఎంతో వేదన అనుభవించారు. అయినప్పటికీ పార్టీని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. మీకు కష్టం వచ్చినప్పుడు వాళ్లందరూ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా మీ కోసం నిలబడ్డారు. అప్పుడు తెలిసింది... గత 40 ఏళ్ల మీ కష్టానికి మీరు పొందింది ప్రజల గుండెల్లో కదిలించలేని స్థానం అని. చరిత్రలో ఎవరూ మళ్లీ తిరగరాద్దాం అని సాహసం చేయలేని విధంగా ఈ ఎన్నికల్లో విజయాన్ని అందుకున్నారు. ఈ విజయం ఎన్డీయే కూటమిది మాత్రమే కాదు... ఆంధ్రా ప్రజలది, తెలుగువారిది, మనందరిదీ.

నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మీకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరి తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు" అంటూ నారా రోహిత్ తన లేఖలో పేర్కొన్నారు.



## తెలంగాణ టెట్ ఫలితాల విడుదల

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. మొత్తం 2,86,381 మంది అభ్యర్థులు ఇందుకోసం దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. పేపర్-1పరీక్షకు 85,996 అభ్యర్థులు హాజరు కాగా 57,725 మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. పేపర్-2కు 1,50,491 మంది హాజరయ్యారని, వారిలో 51,443 అభ్యర్థులు అర్హత సాధించారని అధికారులు తెలిపారు. పేపర్-1లో 67.13 శాతం, పేపర్-2లో 34.18 శాతం మంది అర్హత సాధించారని అధికారులు వెల్లడించారు. 2023తో పోలిస్తే పేపర్-1లో 30.24 శాతం, పేపర్-2లో 18.88 శాతం ఉత్తీర్ణత పెరిగిందని పేర్కొన్నారు. ఫలితాలను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ https://schooledu.telangana.gov.in లో చూడొచ్చన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టెట్-2024లో అర్హత సాధించని వారికి వచ్చే టెట్‌కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెలుసుబాటు కల్పించింది.

అదేవిధంగా ఇప్పుడు అర్హత సాధించిన వారికి ఒకసారి ఉచితంగా డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఇచ్చింది. కాగా, డీఎస్సీ ద్వారా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

## బాధ్యులెవరినీ వదలం.. ఆధారాల కోసమే అఫిడవిట్ అడిగాం

బ్యారేజీల నిర్మాణం, డిజైన్ కు సంబంధించిన వివరాలన్నీ సేకరిస్తున్నామని బాధ్యులైన వారెవరినీ వదలబోమని కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ తెలిపారు. ఇవాళ జలసౌధలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. ఇవాళ ఏజెన్సీలో సమావేశమయ్యామని, వాళ్లు చెప్పిన అన్ని అంశాలను అఫిడవిట్ రూపంలో ఇవ్వాలని ఆదేశించామని చెప్పారు.

గ్రౌండ్ రిపోర్ట్ తెలుసుకొనేందుకే అఫిడవిట్ ఫైల్ చేయాలని చెబుతున్నామని వివరించారు. గడువులోగా పనులు పూర్తి చేయాలని గత సర్కారు తమపై ఒత్తిడి పెట్టిందని, డెడ్ లైన్ విధించిందని, అందుకే వేగంగా పనులు పూర్తి చేశామని ఏజెన్సీల ప్రతినిధులు వెల్లడించారని అన్నారు. బ్యారేజీల నిర్మాణం, డిజైన్, నిర్వహణకు సంబ్ధంధించిన అన్ని వివరాలను ఇవ్వాలని ఆదేశించామని అన్నారు. ఎవరు ఏది చెప్పినా పక్కాగా రికార్డులను మెయింటెయిన్ చేస్తున్నామని, అన్నింటినీ రికార్డుల రూపంలో ఉంచుతున్నామని చెప్పారు.

ఈ నెలాఖరు నాటికి అఫిడవిట్ ఇవ్వాలని నిర్మాణ సంస్థలను ఆదేశించామని చెప్పారు. ఎవరి ఆదేశాల మేరకు పనులు ఆదరాబాదరాగా జరిగాయన్నది రికార్డుల రూపంలో సమాధానం వచ్చాకే ఆ బాధ్యులను కూడా విచారణకు పిలుస్తామని చెప్పారు. ఆధారాల కోసమే అఫిడవిట్

అడుగుతున్నామని అన్నారు. కాళేశ్వరం నిర్మాణంలో భాగస్వాములైన కొందరు అధికారులు రాష్ట్రంలో లేరని, వాళ్లు ఔట్ ఆఫ్? స్టేషన్ అని చెబుతున్నారని, వాళ్లను కూడా విచారించాల్సి ఉందని ఘోష్ తెలిపారు. కాగ్, విజిలెన్స్ రిపోర్టులు అందాయని, వాటిని కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. వాళ్లను కూడా విచారిస్తామని అన్నారు. ఎవరైనా తప్పుడు అఫిడవిట్ ఫైల్ చేస్తే తమకు తెలిసిపోతుందని, వాళ్లపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించారు.

## 25 వేల పోస్టులను భర్తీ చేస్తామని కేవలం 11 వేలకే నోటిఫికేషన్ ఇచ్చారు

- మొదటి పేజి తరువాయి

పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సిద్దిపేటలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలంలో వచ్చే సమస్యలను దృష్టిలో ఉంచుకొని పాఠశాలల్లో మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. 'మనఊరు-మనబడి' కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించి... ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు.

అన్ని పాఠశాలల్లో పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలన్నారు. స్కూళ్లకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. కార్పోరేట్ స్కూళ్లకు తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య అందుతోందన్నారు. తల్లిదండ్రుల ఆలోచనలకు అనుగుణంగా ఇంగ్లీష్ మీడియా ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

## తండ్రికి పాదాభివందనం చేసి ప్రమాణస్వీకారం చేసిన నారా లోకేశ్

- మొదటి పేజి తరువాయి

చేసి ఆశీస్సులు అందుకుని, ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ పాదాలకునమస్కరించి ఆయన ఆశీస్సులు కూడా అందుకున్నారు. ప్రధాని మోదీ, అమిత్ షాలకు కూడా లోకేశ్ పాదాభివందనం చేసేందుకు యత్నించగా, వారు వద్దని సున్నితంగా వారించారు. రెండో పర్యాయం మంత్రిగా బాధ్యతలు అందుకోబోతున్న లోకేశ్ కు ప్రధాని మోదీ, అమిత్ షా, గడ్కరీ, జేపీ నడ్డా శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు సాయంత్రం 4.41 గంటలకు సీఎంగా బాధ్యతలు చేపట్టనున్న చంద్రబాబు

ఏపీ నూతన ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణ స్వీకారం చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఈ సాయంత్రం కుటుంబ సమేతంగా తిరుమల వెళుతున్నారు. రేపు ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. నేడు మధ్యాహ్నానికి తిరిగి అమరావతి చేరుకోనున్న సీఎం చంద్రబాబు... సాయంత్రం సచివాలయానికి వెళతారు. నేడు (జూన్ 13) సాయంత్రం 4.41 గంటలకు సచివాలయం మొదటి బ్లాక్ లోని తన చాంబర్ లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారు. బాధ్యతల స్వీకారం అనంతరం... ఎన్నికల్లో ఇచ్చిన పలు కీలక హామీల అమలుపై ముఖ్యమంత్రి హోదాలో సంతకాలు చేయనున్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేయనున్నారు. గత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం పెట్టనున్నారు. సామాజిక పింఛన్ ను రూ. 4000 వేలకు పెంచుతూ ఫైల్ పై మూడో సంతకం చేయనున్నారు.

స్కిల్ సెన్సస్ ప్రక్రియ చేపట్టడం, అన్నా క్యాంటీన్ ల ఏర్పాటుపై కూడా ఆయన సంతకాలు చేయనున్నారు. కాగా, ఇవాళ ప్రమాణ స్వీకారం అనంతరం చంద్రబాబు... ఉండవల్లిలోని తన నివాసంలో రాష్ట్ర నూతన మంత్రివర్గ సభ్యులతో సమావేశమయ్యారు. పాలన, తదితర అంశాలపై వారికి దిశానిర్దేశం చేశారు.

## పవన్ కల్యాణ్ అనే నేను..

- మొదటి పేజి తరువాయి

జనసేన కార్యకర్తల సంతోషం మిన్నంటింది. చప్పట్లు, కేకలతో సభా ప్రాంగణం మార్మోగింది. పవన్ ప్రమాణస్వీకారం చేస్తుండగా ఆయన భార్య అన్నా లెజనోవా, సోదరుడు చిరంజీవి ముఖాల్లో సంతోషం వెల్లివిరిసింది. ప్రమాణం పూర్తయ్యాక వేదికపై ఉన్న చంద్రబాబు దగ్గరికి వెళ్లిన పవన్ కల్యాణ్ ఆయనతో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా పవన్ ను చంద్రబాబు అభినందించారు. ఆపై వేదికపై ఉన్న గవర్నర్, ఇతర ప్రముఖులకు ఆంధ్రప్రదేశ్ మంత్రి పవన్ కల్యాణ్ నమస్కరించారు. అన్న చిరంజీవికి పాదాభివందనం చేసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.

## హజ్ కమిటీ సభ్యులు షర్ఫోద్దీన్ ను సన్మానించిన మైనారిటీ నాయకులు షానూర్ బాబా



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కి చెందిన మహమ్మద్ షర్ఫుద్దీన్ కి ఇటీవల తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులుగా నియామకమైన సందర్భంగా బుధవారం రోజున ఆలేరులో మైనార్టీ డెవలప్మెంట్ కమిటీ ఆఫీషియల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ మొహమ్మద్ షానూర్ బాబా వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.
వారితోపాటు జహంగీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలు కుటుంబానికి పదవ తరగతి మిత్రులు ఆర్థిక సాయం అందచేత



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**తమతో చదువుకున్న చిన్ననాటి మిత్రురాలు వేముల అలివేల కుమారుడైన దీక్షిత్
8 సంవత్సరాల బాలుడు అనారోగ్య సమస్యతో కొన్ని రోజుల కిందట చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న 2009/10 బ్యాచ్ పదవ తరగతి మిత్రులందరూ కలిసి వారి కుటుంబానికి ఎలాగైనా అండగా ఉండాలని సంకల్పించుకొని చేయి చేయి కలిపి చేతనైనంత సహాయం చేయాలని నిర్ణయించుకొని ఎవరికి తోచినంత వారు ఇచ్చి డబ్బులను సమకూర్చి అలివేల కుటుంబానికి బుధవారం రోజున పదవ తరగతి బాల్య మిత్రులందరు కలసి అలివేల కుటుంబానికి 35,000 /- వేల రూపాయలు నగదును వారి కుటుంబానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్నేహితులు మల్లం నవీన్ జెట్ట నాగరాజు విద్యాసాగర్ సురేష్ ప్రభాకర్ రాజు అనిల్ రాజు కుమార్ విజయ తదితరులు పాల్గొన్నారు..

## గడ్డం చెండమ్మ ప్రధమ వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం....



**సి కే న్యూస్ (సంపత్) జూన్ 12:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జైన్ మందిర్ ఆవరణలో బుధవారం రోజున మా చిన్ననాటి మిత్రులు గడ్డం సిద్ధులు ముదిరాజ్ తల్లి గడ్డం చెండమ్మ ప్రధమ వర్ధంతి సందర్భంగా నిరుపేద కుటుంబాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మోత్కూరి అయిలయ్య మాట్లాడుతూ..మా చిన్ననాటి మిత్రులు వారి తల్లి జ్ఞాపకార్థం నిరుపేద కుటుంబాలకు ఒక పూట భోజనం పెట్టాలని ఆలోచన రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు భైరి.విశ్వనాథం గౌడ్ ,పరుష.బంగారయ్య, బండపల్లి మహేష్ గౌడ్,విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి బడిబాట. బంగారు బాట కార్యక్రమం



**చేగుంట జూన్ 12 ( సి.కె న్యూస్ ) రిపోర్టర్. కొండి. శ్రీనివాస్**
చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో.మంగళవరం నాడు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామ. అంగన్ వాడి.టీచర్. ఏ చంద్రకళ మాట్లాడుతూ అనంతసాగర్ లో. ప్రతి ఇల్లులు తిరుగుతూ ప్రైవేట్ చదువులకన్నా ప్రభుత్వ చదువులు మిన్న చక్కటి. విద్య ను కల్పిస్తున్నాం. ప్రైవేట్ విద్య వద్దు.ప్రభుత్వం విద్య .ముద్దు అనే విధాలాలతో ప్రచారం నిర్వహించారు.. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వమే పిల్లలకు.స్కూల్ డ్రెస్ మరియు టెస్ట్ బుక్స్ మధ్యాహ్నం భోజనం అందించడంతోపాటు మంచి విద్యను కూడా అందించడం జరుగుతుంది మరియు. అంగన్వాడి కేంద్రానికి రెండున్నర సంవత్సరం పిల్లలను పంపించాలి. అంగన్వాడి కేంద్రంలో పౌష్టిక ఆహారంతో పాటు ఆటపాటలు నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి తప్పకుండా. 2.5. రెండున్నర సంవత్సరాలు పై ఉన్న పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్. ఏ చంద్రకళ ఏ సుగుణ యూ పి ఎస్ హెచ్ టీచర్స్ నావిత జ్యోతి రేవతి జ్యోత్న బాల పోచయ్య సత్యనారాయణ మమత విలాగే సెక్రటరీ మాదవి స్పెషల్ ఆఫీసర్ స్వప్న మహిళా సంఘాలు పాల్గొన్నారు%ఖ

# సింగరేణి ఎడ్యుకేషన్ జిఎం గా నికోలస్ మేడంనే కొనసాగించాలి..

**కోటా శివశంకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం....**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 12,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సింగరేణి ఎడ్యుకేషన్ జిఎంగా నికోలస్ కి ప్రమోషన్ ఇచ్చి జిఎం ఎడ్యుకేషన్ గా బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని దీనిని సింగరేణి అధికారుల సంఘం వ్యతిరేకిస్తున్నారని జిఎం ఎడ్యుకేషన్ పోస్టు మైనింగ్ అధికారులకు జిఎం ఎడ్యుకేషన్ పోస్టు ఇవ్వాలని గొడవ చేస్తున్నారని దీనిని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం పూర్తిగా వ్యతిరేకిస్తుందని మైనింగ్ అధికారులకు సింగరేణి ఎడ్యుకేషన్ జిఎం పోస్టు గత 20 సంవత్సరాల నుంచి కొనసాగిస్తున్నారని ఎడ్యుకేషన్ సిస్టంపై ఎటువంటి అనుభవం లేని సింగరేణి మైనింగ్ అధికారులు సింగరేణి ఎడ్యుకేషన్ జిఎంగా రావడం వలన గత 20 సంవత్సరాల నుంచి మేం విద్యార్థులకు ఎన్నో మంచి అవకాశాలను రాకుండా వారికి అవగాహన రాహిత్యం వలన విద్యార్థులకు మేలు జరిగే మంచి అవకాశాలు సింగరేణి ప్రాంత విద్యార్థులు కోల్పోయారని పర్సనల్ డిపార్ట్మెంట్ మరియు హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ రెండిటిలో అనుభవం ఉన్న అధికారులను సింగరేణి ఎడ్యుకేషన్ జిఎంగా ఉండాలని కోటా శివశంకర్ కోరారు జిఎం ఎడ్యుకేషన్ రామ్ నారాయణ తరువాత వచ్చిన నలుగురు జిఎంలు సింగరేణి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని విద్యార్థి సంఘాలుగా విద్యార్థులకు లాభం జరిగే అంశాలను జియంల దృష్టికి తీసుకుపోయినప్పుడు వారు ఏ ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని మేము ఎన్నిసార్లు విద్యార్థులకు లాభం జరిగే విషయాలను జియంల దృష్టికి తీసుకువెళ్తే అసలు పట్టించుకోవడం లేదని కనీసం యూనివర్సిటీ అధికారులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ అధికారులకు కనీసం ఉత్తరాలు కూడా రాయలేదని దీని వలన విద్యార్థులకు ఎంతో నష్టం జరుగుతుందని సింగరేణి చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సింగరేణి విద్యాసంస్థల్లో ముఖ్యంగా స్కూల్ లలో సీబీఎస్ఈ సిలబస్ తీసుకురావడానికి గత రెండు సంవత్సరాల నుంచి ఎడ్యుకేషన్ జిఎం వెంట పడుతుంటే ఆయననిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారని దీనివలన ఈ ప్రాంత నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారని పర్సనల్ డిపార్ట్మెంట్లో ఎంతో అనుభవం ఉన్న నికోలస్ మేడంని జిఎం ఎడ్యుకేషన్ గా ఉంచాలని నికోలస్ మేడం విద్యార్థి సంఘాల వారు చెప్పే సమస్యలను విని పరిష్కారం చేస్తే విద్యార్థి సంఘాలకు నికోలస్ మేడంకి ఎటువంటి గొడవలు ఉండవని ప్రతి ఒక్క పోస్టు పేపర్ నోటిఫికేషన్ వేసి రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం మెరిట్ ప్రకారం ఇంటర్వ్యూలు లేకుండా ఇస్తే మాకు ఎటువంటి అభ్యంతరం లేదని జిఎం ఎడ్యుకేషన్ గా మేడం కొనసాగడానికి సింగరేణి విద్యాసంస్థలు అభివృద్ధి చెందడానికి నికోలస్ మేడం కి మా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా చైర్మన్ కి తెలియజేశారు. సింగరేణి ఇంటర్ డిగ్రీ కాలేజీలో కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ పర్మిషన్ రావాలని పేద విద్యార్థులకు న్యాయం జరగాలని ప్రతినెల ప్రభుత్వం నుంచి 1500 రూపాయలు మిస్ చార్జీలు విడుదలవుతాయని ఇది మొత్తం పేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరికి నోటిఫికేషన్ ప్రకారం బందు ప్రీతి లేకుండా ఉద్యోగ భర్తీలు జరగాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ప్రధానంగా డిమాండ్ చేశారు.

## నకిలీ విత్తనాలను అరికట్టాలి, పాత రుణాలు రద్దు చేసి కొత్త రుణాలు ఇవ్వాలి.

**పంట బీమా ఇవ్వాలని కోరుతూ డిప్యూటీ తాహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన ఎ ఐ కే ఎం ఎస్ ప్రతినిధి బృందం.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 12,**అఖిలభారత రైతుకూలీ సంఘం ( ఏ ఐ కె ఎం ఎస్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పాల్వంచ లో డిప్యూటీ తహసిల్దార్ కి వినతిపత్రం అందచేశారు.
అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి జక్కుల రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పోటీ మార్కెట్లో నకిలీ విత్తనాలు అమ్మడం తో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అందులో భాగంగానే పాల్వంచ మండలంలోని కరకగూడెం లో కూడా నకిలీ విత్తనాలతో వందలాది మంది రైతులు నష్టపోయారని ఐనా అధికారులు వ్యాపారస్తుల పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మకుండా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, రైతులకు సబ్సిడీ ఇవ్వాలని, పాత రుణాలను రద్దుచేసి కొత్త రుణాలను ఇవ్వాలని,రైతు పండించిన పంటకు బీమా సౌకర్యం కల్పించాలని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు పండించే పంటకు ప్రభుత్వ సబ్సిడీ ఇవ్వాలని,దొడ్డు సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వాలని, ఎరువులు పురుగు మందులు ప్రభుత్వమే సరఫరా చేయాలని వారు అన్నారు. రాత్రిం బవళు కష్టపడి రక్త మొత్తం ధార పోసి యావత్ ప్రపంచానికి అన్నం పెట్టే రైతాంగం మొత్తం కూడా నకిలీ విత్తనాలతో నకిలీ మందులతో నష్టపోతున్నారని తాళి పుస్తెలు అమ్ముకొని పంట పెట్టుబడి పెట్టిన గిట్టుబాటు ధర రాక నష్టపోతున్నారని రైతు లేకపోతే ఈ రాజ్యమే లేదని అలాంటి రైతును ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి సోమ వినోద, నాయకులు ఈరమ్మ,ఐఎఫ్టియు జిల్లా నాయకులు మంకెన వెంకటేశ్వర్లు, దుర్గా ప్రసాదు,సురేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ సారి ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు.



సంబరాలలో పార్టీ శ్రేణులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),**భద్రాచలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నాలుగవ సారి ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా కూనవరం రోడ్డులోని ఎన్టీఆర్ బొమ్మకి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు సంబరాలు చేసుకున్నారు అనంతరం ర్యాలీగా శ్రీ సీతారామచంద్ర దేవస్థానానికి చేరుకొని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే 11 కొబ్బరికాయలు కొడతామని మొక్కుకున్న తెలుగుదేశం నాయకులు ఆ ముక్కును బుధవారం ఆలయ ఆవరణలో ముక్కు తీర్చుకున్నారు అనంతరం ఎన్టీఆర్ విగ్రహాన్ని చేరుకొని ఆంధ్రప్రదేశ్లో సైకో పాలన పోయి రామన్న రాజ్యం వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడే ఎన్డీఏ కూటమి అధికారం లోకి వచ్చిందని నాయకులు తెలియజేశారు పోలవరం మరియు అమరావతి త్వరితగతిన పూర్తి చేసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలని నాయకులు ఆకాల్షించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాసం కుంచాల రాజారాం కంభంపాటి సురేష్ కుమార్ కోనేరు రాము అబినేని శ్రీనివాస్ అడుసుమిల్లి జగదీష్ తాళ్లూరు చిట్టిబాబు పోటు వెంకటేశ్వర్లు నూతలపాటి దాసయ్య కొడాలి చంటి రాఘవ రేపాక రాంబాబు దుక్కిపాటి ప్రకాష్ రావు కొండవీటి అశోక్ ఫణి ఉదయ్ కుమార్ చల్లగుండ్ల నాగేశ్వరరావు పల్లెంటి దేశప్ప పరిమి సోమశేఖర్ నాగరాజు వెంగమాంబ సుబ్బారావు గున్నం రమేష్ కృష్ణమోహన్ దారపు నేను కృష్ణ కొండవీటి బ్రదర్స్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనం గా శ్రీ సర్దార్ జలగం వెంగళరావు వర్ధంతి.

**– నివాళులర్పించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్.**



**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**సత్తుపల్లి పట్టణం జలగం పార్క్ వద్ద బుధవారం మాజీ ముఖ్య మంత్రివర్యులు స్వర్గీయ సర్దార్ శ్రీ జలగం వెంగళరావు వర్ధంతి సందర్బంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జలగం వెంగళరావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినరు.
ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జలగం అభిమానులు పాల్గొన్నారు..

## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 12,**భద్రాచలం మండలంలో జగదీష్ కాలనీ లో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో ఉచిత పాఠ్యపుస్తకాలు , యూనిఫామ్స్ మరియు నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ప్రారంభించిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్య, హెడ్ మాస్టర్ యస్ యన్ వి రాజా శ్రీనివాసరావు,మండల నాయకులు రత్నం రమాకాంత్, పెద్దినేని శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, మామిడి పుల్లారావు,గాడి విజయ్,పుల్లగిరి నాగేంద్ర ,గాడి రాజేష్ ఉపాధ్యాయులు రామకృష్ణ, విద్యార్థులు మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు...

## హెల్త్ క్యాంప్ ఇబ్రహీంపూర్ లో.ముఖ్య అతిథి . చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**చేగుంట జూన్ 12 ( సీకే న్యూస్ ). రిపోర్టర్ .కొండి .శ్రీనివాస్**మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామ పంచాయతీ వద్ద %=ఎవీ% హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. కావున దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి , పాల్గొన్నారు. మరియు ఇట్టి కార్యక్రమంలో చేగుంట మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్ . రంపూర్ తాజ్ జమాజీ సర్పంచ్ కాశ బోయిన. భాస్కర్. గ్రామ .అధ్యక్షుడు స్వామి ఉపాధ్యక్షుడు దొర గొల్ల పోచయ్య సంద్రు శ్రీకాంత్. రాజ గౌడ్. బోనాల అధ్యక్షుడు రమేష్ కాంగ్రెస్ కార్యకర్తలు కనకరాజు శ్రీశైలం వెంకటి బిక్షపతి దేవరాజ్ రాజు శ్రీకాంత్, మల్లేశం సత్తయ్య లాలయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# తల్లి తండ్రులు అందరు పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలి - ఎమ్మెల్యే మట్ట.

- బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**"ప్రొ" జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని సిద్దారం ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించినరు.

బడి బాట కార్యక్రమ%శీ% సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తో కలిసి ప్రతిజ్ఞ కార్యక్రమం లో పాల్గొని తెలంగాణ జాతీయ గీతం ఆలాపన కార్యక్రమం లో పాల్గొనీ అనంతరం ప్రభుత్వ పాఠశాల చిన్నారులకు పాఠ్య పుస్తకాలు మరియు స్కూల్ యూనిఫామ్స్ అందించినరు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల లో ఉన్నత విద్యా విధానం అందుతాయి అని తెలిపారు.ప్రభుత్వ పాఠశాల లో ఉన్నత విద్యా అందుతున్న తరుణం లో తల్లి తండ్రులు అందరు పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలి అని కోరారు.. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ మరియు ట్రాస్ఫర్స్ ప్రక్రియ మొదలు అవుతుంది అని సత్తుపల్లి నియోజకవర్గం లో గెలిచిన వెంటనే సత్తుపల్లి నియోజకవర్గం లో సుమారు 2 కోట్ల రూపాయలు విద్యా విధానానికి బడ్జెట్ అందించాము అని కనీసం హాస్టల్ లో పడుకోటానికి బెడ్లు లేకపోవడం తో మా మొదటి ప్రాధాన్యత విద్యా విధానానికి కేటాయించటం జరిగింది అని అన్నారు.

విద్యార్థిని, విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాల కు, గురువులకు, తల్లి తండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలి అని కోరుతూ బడి బాట కార్యక్రమం లో విద్యార్థి ని విద్యార్థుల కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లోప్రభుత్వ ఉద్యోగులు, పాఠశాల ఉపాధ్యాయులు,సిద్దారం గ్రామ సత్తుపల్లి పట్టణ, మండలం,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ఏ పి సీఎం గా చంద్రబాబు ప్రమాణ సందర్భంగా తుంబూరులో సంబరాలు

- సుమారు 1000మందికి భోజన ఏర్పాటు.



**సి కి న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** ఏపీలో సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్భంగా సత్తుపల్లి మండలం తుంబూరు గ్రామంలో సంబరాలు మిన్నంటాయి. టీడీపీ కార్యకర్త నిమ్మగడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో భారీ స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకార లైవ్ కార్యక్రమాన్ని అభిమానులు వీక్షించారు.

ఈ సందర్భంగా కార్యక్రమానికి పార్టీలకతీతంగా విచ్చేసిన సుమారు 1000మంది అభిమానులకు ఆయన నివాసంలో భోజనం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కూసంపూడి రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు చిలుకుర్తి కృష్ణమూర్తి, కూసంపూడి జగదీష్, మోరంపూడి శ్రీనివాసరావు, కొప్పుల అప్పారావు, వేణు, చీకటి చిట్టియ్య, బొంతు భాస్కరరావు, విజయలక్ష్మీ, భరత్, నాగేశ్వరరావు, దేవరపల్లి సాంబశివరావు, వడ్లపూడి రాంబాబు, కూసంపూడి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మైనారిటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో హిందూ ముస్లిం క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనం



**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** సింగరేణి మైనార్టీ ఉద్యోగుల ఆధ్వర్యంలో స్థానిక పి.వి. నరసింహారావు సెంటినరీ కాలనీలోని సమావేశ మైదానంలో హిందూ ,ముస్లిం, క్రైస్తవ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం ఎన్.వి.ఆర్ ప్రహల్లాద, ప్రాజెక్టు ఆఫీసర్ జే.వి.ఆర్.ఓ.సి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.

ఈ సమావేశము ముఖ్య అతిథులుగా సాలెం రాజు, జనరల్ మేనేజర్ ,కొత్తగూడెం, వారు మాట్లాడుతూ తరుగుతున్న మానవుల విలువల వల్ల అశాంతి నెలకొంటుందని మతాలు మానవుల జీవన మనుగడకు అడ్డంకి కాకూడదని తెలియజేస్తూ కాలనీవాసులు ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమ్మేళనం ఆదర్శవంతమైనదన్నారు.

వక్త షేక్ .బాసిత్ మాట్లాడుతూ ప్రతి జీవి తమ తల్లిదండ్రులను గౌరవించాలని ప్రతి మనిషి తోటి మనుషుల కష్టసుఖాలలో తోడుగా ఉండాలనే అన్ని మత గ్రంథాలు బోధిస్తున్నాయన్నారు.


అల్ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అదిల్ షరీఫ్ ప్రసంగిస్తూ ప్రపంచంలో ప్రతి మతస్తులు విద్యా, వైద్యం, సమానత్వం పై తమ బోధనలు ఉండాలి కానీ ప్రజలను రెచ్చగొట్టి మనుషులను విడగొట్టే విధంగా ఉండకూడదు అన్నారు.

మన పిల్లల భవిష్యత్తు కోసం ,ఉత్తమమైన విద్య కొరకు మంచి విద్యాసంస్థలు చూస్తామే కానీ దానిని ఎవరు ఏ మతస్తులు నడుపుతున్నారో చూడమన్నారు.

ఈ సమావేశంలో కిష్టారం ఓసి పి.ఓ ఎం.వి నరసింహారావు, వెల్ఫేర్ అధికారి, దేవదాస్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్ ,ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ బట్టి విక్రమార్క ,గణేష్ ఉత్సవ కమిటీ కాలనీ అధ్యక్షులు సురేష్, క్రైస్తవ నాయకులు రవి, ఖయ్యూం, రఫీ ,అజీమ్, నజీర్, షరీఫ్, జానీ, నసీంఖాన్ తదితరులు పాల్గొన్నారు

## ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్యతో పాటు పదోన్నతులు కల్పించాలి.

నూతన జిఎం పర్సనల్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బి.ఆర్ దీక్షితులుకి వినతి పత్రం అందజేసిన ఆపరేటర్స్ నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 12,**ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్యతో పదోన్నతులు కల్పించాలని కోరుతూ బుధవారం నాడు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సింగరేణి నూతన జిఎం పర్సనల్ (ఐ ఆర్ అండ్ పిఎం)గా పదవీ బాధ్యతలు చేపట్టిన బి.ఆర్ దీక్షితులుకి వినతి పత్రం అందజేసినట్లు ఆపరేటర్స్ నాయకులు యస్ డి నా సర్ పాషా తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్పత్తి లక్ష్యసాధనలో ముందు ఉండే ఈ పీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్యకు సంబంధించి గత మూడు ఏండ్ల క్రితం కేంద్ర కార్మిక శాఖ అధికారుల మధ్యవర్తిత్వం లో హైదరాబాదులో సింగరేణి యాజమాన్యానికి ఆరు కార్మిక సంఘాలకు కుదిరిన వ్రాతపూర్వక ఒప్పంద నేటికీ అమలు కాలేదని దీంతో అనారోగ్య కారణంగా భారీ యంత్రాలు నడపటానికి అర్హులు కానీ ఆపరేటర్లకు (మెడికల్ అన్ ఫిట్) వారి డిసిగ్నేషన్ మారకుండా న్యాయం చేసే విధంగా ఒక కమిటీని వేసి సమస్య పరిష్కరిస్తామని ఆ ఒప్పందపు సారాంశం నేటికీ కమిటీ వేయని కారణంగా అనేకమంది ఆపరేటర్లు డి ప్రమోట్ అయి జనరల్ మజ్దూర్లుగా పనిచేస్తున్నారని రాత్రింబవళ్లు షిఫ్టులో పనిచేసే ఈపి ఆపరేటర్ల కు న్యాయం చేసే విధంగా తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతున్నామన్నారు, అలాగే ఈ క్రింది సమస్యలు కూడా పరిష్కారం అయ్యే దిశగా చొరవ చూపాలని దీక్షితులుని మనవి చేశామన్నారు,ఎన్నికల కోడ్ ఎత్తివేసిన నేపథ్యంలో ఆపరేటర్ల ప్రమోషన్ లెటర్లు బి గ్రేడ్ మరియు ఏ గ్రేడ్ ఆర్డర్ లెటర్లు బ్యాక్ డేట్ తో వెంటనే ఇవ్వాలని, కొత్తగూడెం రీజియన్ స్థాయిలో బి గ్రేడ్ గ్రేట్ టెస్ట్ లో క్వాలిఫైడ్ అయి అర్హులైన ఆపరేటర్లకు బ్యాడ్ డేట్ ఇచ్చి న్యాయం చేయాలని , కొత్తగూడెం రీజియన్ స్థాయితో పాటు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఓపెన్ కాస్ట్ గనులలో పనిచేస్తున్న రెండేళ్ల సర్వీసు పూర్తిచేసిన "సి" గ్రేడ్ ఆపరేటర్లకు అందరికీ సత్వరమే గ్రేట్ టెస్టులు నిర్వహించి"సి" గ్రేడ్ ప్రమోషన్స్ ఇవ్వాలని కోరామన్నారు, జిఎం పర్సనల్ ఎంతో ఓపికగా సమస్యలు విన్నారని పరిష్కారానికి సానుకూలంగా స్పందించటం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు, పర్సనల్ డిపార్ట్మెంట్ కు చెందిన ఇతర అధికారులకు కూడా ఆపరేటర్ల ప్రమోషన్లకు సంబంధించి వివరించినట్లు ఆయన తెలిపారు, కార్యక్రమంలో భాగంగా దీక్షితులుని శాలువాతో ఆత్మీయంగా సత్కరించారు, శుభాకాంక్షలు తెలిపారు.

## పుష్పాలంకరణలో పాల్గొన్న జంబుల బుచ్చారెడ్డి యువ సైన్యం

**సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని కోడేరు మండలం నర్సాయిపల్లి గ్రామానికి చెందిన బేజిని సూరయ్య ఆహ్వానం మేరకు వారి కూతురు బేజిని నందిని పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరైన జంబుల బుచ్చా రెడ్డి యువ సైన్యం అనంతరం వారు ఆ చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సాయిపల్లి మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ బుచ్చా రెడ్డి యూత్ నాయకులు కార్యక్రమానికి హాజరైన వారు శివారెడ్డి యువసేన అధ్యక్షుడు ఎజ్జు అంజి, బయ్య రాంబాబు , వెంకటేష్ , స్వామి , రాచూరి శివుడు , సాయిరాం , ఫోటోగ్రాఫర్ బీరయ్య , ఎజ్జు రాంప్రకాష్ , శివుడు తదితరులు



పాల్గొన్నారు

## వైద్య విద్యా ప్రవేశ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం.




- అడుతున్న ఎన్ టీ ఏ పై చర్యలు తీసుకొని ఎన్ ఈ ఈ టీ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలి.
- మిశ్రిన్ సుల్తానా, పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 12,**ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు ప్లేకార్డ్స్ తో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి మిశ్రిన్ సుల్తానా మాట్లాడుతూ వైద్య విద్య ప్రవేశ పరీక్షలో ముందే పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ అయినట్టు ఒకే సెంటర్లో అందరికీ ఒకే రకమైన ర్యాంకులు రావడం వంటివి చూసినప్పుడు ఎన్ ఈ ఈ టీ ప్రవేశ పరీక్షల్లో అవకతవకలు జరిగిన ఆరోపణలు వస్తున్న క్రమం ఎన్ ఈ ఈ టీ అవకతవకలపై నిష్పక్షపాత న్యాయ విచారణ చేసి ఎన్ ఈ ఈ టీ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే వైద్య విద్య ప్రవేశ పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఎ) పై కూడా విచారణ చేసి ఎన్ టి ఎ దాని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎన్ ఈ ఈ టీ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు రంజిత్, ధరణి, సుమన్ నాయకులు వంశీ, శివ ప్రసాద్, అఖిలేష్, రమ్య, సమీనా తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ పై కరువైన పర్యవేక్షణ

- ఈ రోజు నుండి పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న సందర్భంగాలి
- గజరాజు కాశీనాథ్ భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్యం మండల అధ్యక్షులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ప్రభుత్వ ఇటు ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యా బోధన పైన విద్యా వ్యవస్థలో కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించలేకపోవడంతో అటు ప్రభుత్వ పాఠశాలలో మరోవైపు ప్రైవేటు పాఠశాలల్లో యజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి ముఖ్యంగా ప్రైవేటు పాఠశాలల్లో కనీస వసతులు లేకున్నా ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారు ప్రైవేటు పాఠశాలల్లో బోధనా సిబ్బందికి సరియైన విద్యా అర్హత లేకున్న తక్కువ జీతానికి పని చేయించుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రుల ముక్కు పిండి వేలకు వేలు వసూలు చేస్తున్నారు ఒక్కొక్క పాఠశాలలో ఒక్కో విధమైన అకాడమీ పుస్తకాలు ఇష్టారాజ్యంగా వారికి నచ్చిన రేటుకు అమ్ముతున్నారు చివరికి బెల్టు స్కూల్ యూనిఫామ్ షూలో సాక్సులు కూడా స్కూల్ యజమానియాలే అమ్ముతున్నాయి ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలలకు కనీసం విద్యార్థులు ఆడుకోవడానికి గ్రౌండ్స్ లేకపోవడం శోచనీయం ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి మండలానికి ఒక ఎంఈఓ ను నియమించి విద్య వ్యవస్థను గాడిలో పెట్టాల్సిందిగా తల్లిదండ్రులు కోరుకుంటున్నారు ప్రభుత్వమె ఎంతసేపు ఉచిత పథకాలే అంటూ కాలం వెళ్లదీస్తుంది నేటి విద్యార్థులే రేపటి పౌరులు అన్నది ఒకప్పుడు కానీ ఈరోజు నేటి విద్యార్థులే నేటి పౌరులు వారి భవిష్యత్తు వెలగాలంటే విద్యా వ్యవస్థ పై సరియైన అవగాహన ఉన్న అధికారులను నియమించినట్లయితే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని అన్నారు

## కొండూరు,పెంట్లవెల్లి గ్రామాలలో బడిబాట

- గ్రామ విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరండి
- గురుకులాల వలె విద్య, ప్రభుత్వ పాఠశాలలోనే
- రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మ తేజ





**సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా కొండూరు పెంట్ల వెల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ముందుగా కొండూరు ప్రైమరీ హైస్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని నినదిస్తూ ప్రజలను చైతన్య పరిచారు.అనంతరం గ్రామ పంచాయితి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ మరియు రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ లు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే కార్యక్రమంలో ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కొండూరు గ్రామాన్ని ఎంపిక చేయడం శుభసూచికమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు తమ వంతు కృషిచేస్తామని స్పష్టం చేశారు. గురుకుల పాఠశాలలకు ధీటుగా విధ్యనందించి దానికి కావలసిన మౌలిక వసతుల కల్పన కు మంత్రి జూపల్లి కృషి చేస్తున్నారని విద్యార్థులు గ్రామ పాఠశాలలోనే చేర్పించేందుకు తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు 10 వ తరగతి పూర్తయి గురుకుల పాఠశాలలో సీట్లు పొందిన విద్యార్థిని విద్యార్థులకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. అనంతరం ఉపాధ్యాయుల అంగన్వాడీ టీచర్ల తో కలిసి పాఠశాల బోలోపేతానికి చేయాల్సిన అంశాలపై గ్రామ ప్రజా ప్రతినిధులు నాయకులు చర్చించారు .పెంట్లవెల్లి ప్రభుత్వ బాలుర పాఠశాల ఊపాధ్యాయులు నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలను ప్రజా ప్రతినిధులు నాయకులు సందర్శించి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు నాయకులు నల్ల పోతుల కురుమయ్య పలుస రవి ఎల్ల గౌడ్ కలీల్ నరసింహ మీనిగ సత్తి శివ తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ క్రైస్తవ నాయకులు ఆర్చబిష్. డాక్టర్. సి.హెచ్. విజయ్ మోహన్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు



**సీకే న్యూస్ ప్రతినిధి,** 63వ జన్మదినవేడుకలు జరుపుకుంటున్న అంతర్జాతీయ క్రైస్తవ నాయకులు ఆర్చబిషప్. డాక్టర్. సి.హెచ్. విజయ్ మోహన్ రావు కి బిషప్. డాక్టర్. పీటర్ నాయక్ లకావత్ శుభాకాంక్షలు తెలియజేశారు.

నేటి క్రైస్తవ సమాజానికి ఆర్చబిషప్. డాక్టర్. సి.హెచ్. విజయ్ మోహన్ రావు అనేక విషయాల్లో ఆదర్శంగా నిలిచారని వారి సేవలు ఈ సమాజానికి మరేంతో అవసరం.

కాబట్టి దేవుడు వారికి ఇచ్చిన మంచి మనసునుబట్టి చాలా సంతోషిస్తున్నామని పీటర్ నాయక్ లకావత్ కొనియాడారు.

ఈ నేపథ్యంలో ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ, ఆర్చబిషప్ డాక్టర్ విజయ్ మోహన్ రావు క్రైస్తవ సమాజానికి మాత్రమే కాకుండా కులమతాలకు అతీతంగా అధ్యాత్మిక సామాజిక మరియు మానవ హక్కుల కొరకు చాలా గొప్ప సేవలు అందిస్తూ వస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నానని వారు మీడియాకు తెలిపారు.

# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సన్నాహక సమావేశం

సి.కే న్యూస్ ధర్మసాగర్ మండలం హన్మకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్ జూన్ 12
మడికొండ సత్య సాయి కన్వెన్షన్ హాల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీతో విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్య పరిచయ, ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ,అభివృద్ధిలో అగ్రగామిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఉండాలి.
ఇప్పుడు నా బాధ్యత పెరిగింది.
నియోజకవర్గంలో గ్రూపులు లేవు
ఎవరైనా గ్రూపులు అని తిరిగితే తోకలు కత్తిరించడం ఖాయం పని లో పోటీ పాడుదాం.కూర్చునే సీటులో కాదు
దేవాదుల ప్రాజెక్టు తో నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి సాగు నీరు అందించె బాధ్యత నాది
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో విద్యా, వైద్యంలో చాలా వెనక బడి ఉన్నాం
విద్యా, వైద్యంలో అన్ని రకాల అభివృద్ధికి త్వరలోనే శ్రీకారం చుట్టాలి.నియోజకవర్గంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉంది.నా ఎజెండా అభివృద్ధి, విద్యా, వైద్యం, ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించడం.నియోజకవర్గ ప్రజలు నన్ను అర్థం చేసుకోవాలి అన్నారు.
ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,నాకు భారీ మెజారిటీతో విజయాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికి పేరు పేరునా కృతజ్ఞతలు ఎవరికీ వారే అభ్యర్థిగా భావించి నా కోసం కష్ట పడ్డారు.నా గెలువుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటు మీ అందరి



కష్టసుఖలలో పాలు పంచుకుంటాను.మీ అందరి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలి. రాబోయే రోజుల్లో మంచి రోజులు రానున్నాయి.ఎంపీ ఎన్నికలతో అయిపోలేదు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురావేయాలి.
మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ,డాక్టర్ కడియం కావ్య గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు కడియం శ్రీహరి వ్యక్తిత్వం గొప్పది .కడియం శ్రీహరి గొప్ప పరిపాలన అనుభవం ఉన్నది, అవినీతి రహితమైన పాలన అందించే వ్యక్తి కడియం శ్రీహరి
స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఇదే క్రమశిక్షణతో పని చేయాలి.కాంగ్రెస్ పార్టీలో ప్రతీ ఒక్కరికీ సమూచిత స్థానం దక్కుతుంది.కార్యకర్తలు ఓపికగా ఉండాలి.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి.ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో నిష్పాక్షపాతంగా, అవినీతి రహితంగా అర్హులైన వారికే సంక్షేమ పథకాలు అందాలి.దానికోసం సమన్వయంతో పని చేయాల్సిన బాధ్యత ఉంది తండ్రికి తగ్గ తనయగా పేరు తెచ్చుకోవాలిరాబోయే రోజులల్లో మంచి రాజకీయ భవిష్యత్ ఉంది వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గలను సమ దృష్టితో చూడాలి.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలి.ఎల్లపుడు నీకు మా అందరి ఆశీస్సులు ఉంటాయి. అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి , కేఆర్ నాగరాజు , గండ్ర సత్యనారాయణ , ఏఐసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర , కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి రెడ్డి , తెలంగాణ రాష్ట్ర ఆపేక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు , మేయర్ గుండు సుధారాణి , డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , ఐత ప్రకాష్ రెడ్డి కార్ప ఆయిల్ సిడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి , ఇతర కార్పొరేషన్ చైర్మన్లు, ఏఐసిసి నాయకులు, జిల్లా నాయకులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ అమలుపై అధికారుల సర్వే.



సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.మిషన్ భగీరథ పథకం అమలుపై సత్తుపల్లి మండలం వ్యాప్తంగా అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు మండల వ్యాప్తంగా పర్యటించి ఇంటింటికి సర్వే చేశారు. రాష్ట్రప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ ద్వారా వివరాలను నమోదు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో కృష్ణ ఉన్నారు.

## ఉచిత విద్యుత్తు , పెన్షన్లు, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులను పెట్టుకున్నందుకు అవకాశం ఇవ్వండి.

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.



సికె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 200 లోపు యూనిట్లు విద్యుత్తు వాడుకున్న వారికి ఉచితంగా వచ్చే పథకం మరి కొంతమంది దరఖాస్తు చేసుకోక ముందే ఎన్నికల కోడ్ రావడంతో కరెంట్ బిల్లు రద్దు కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారి కోసం మరో అవకాశం కల్పించి 200 యూనిట్లు విద్యుత్తు వాడుకునే వారికి ఉచితంగా విద్యుత్తు ఇవ్వాలని అదేవిధంగా రేషన్ కార్డులు పెన్షన్లు ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజలు అనేక ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలందరికీ ఇళ్లు ఇస్తామని రేషన్ కార్డులు పెన్షన్లు ఇస్తామని చెప్పిన మాటతో ప్రజలు వాటికోసం ఎదురుచూస్తున్నారని ఎన్నికల కోడ్ అయిపోయినందున ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అదే విధంగా ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఇచ్చే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుందని కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారని వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రజలకు సంక్షేమ పథకాలు అందుబాటులోకి తేవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .
సత్తుపల్లి లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలు బడుగు బలహీన వర్గాలు కెసిఆర్ ప్రభుత్వంలో ఆదరణ లేక విసిగిపోయిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేశారని అట్టి పేదలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఎన్నికల కోడ్ అయిపోయినందున వెంటనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు .
ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు ప్రసాద్ మహిళా సమైక్య నాయకుల ఎస్.కె రంజాన్ బి డిహెచ్పిఎస్ నాయకులు మారయ్య యువజన సమైక్య నాయకులు ఎస్కే హమీద్ శ్రీలత సత్యనారాయణ ప్రసాద్ నాగూర్ బి జాముల్ వి బాజీ కృష్ణమ్మ సుప్రియ రాధిక సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ వ్యక్తిగత సహాయకుడు కంచర్ల బలరాం జన్మదిన వేడుకలు



సి కే న్యూస్ (సంపత్) జూన్ 12:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వ్యక్తిగత సహాయకుడు కంచర్ల బలరాం జన్మదినం సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయంవద్ద ఆయన అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు స్వీకరించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అభిమానులు పార్టీ కార్యకర్తలు ఆకాంక్షించారు.

## ఘట్కేసర్ మునిసిపాలిటీ లో 3 కోట్లు స్వాహా చేసిన బిల్ కలెక్టర్ ను అరెస్ట్ చేసిన పోలీసులు....



సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 12,ఘట్కేసర్ మున్సిపాలిటీ లో 3 కోట్ల నిధుల స్వాహాకు చేసిన బిల్ కలెక్టర్ హేమంత్ కుమార్ ను పోలీసులు అరెస్ట్ చేసారు .మున్సిపాలిటీ లో వసూలు చేసిన ట్రేడ్ లైసెన్స్ , ఇంటి పన్నులు డబ్బులను బ్యాంకు లో జమచేయాలి . బిల్ కలక్టర్ హేమంత్ కుమార్ 2021 నుండి 2023 వరకు వసూలు చేసిన డబ్బును బ్యాంకు లో 3 కోట్లు జమ చేయకుండా తన సొంతంగా అవసరాలకు నిబంధనలకు విరోదంగా వాడుకొని స్వాహా చేసినట్లు తెలియడం తో విచారణ చేపట్టి బిల్ కలక్టర్ పై చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలియజేసారు .

## గౌస్ నగర్ లో విద్యా సంవత్సర ప్రారంభోత్సవ వేడుక,తల్లిదండ్రుల సమావేశం ....

పాఠశాలకు 25000 విరాళం అందజేసిన ఎలిమినేటి వెంకట్ రెడ్డి..



సి కే న్యూస్ (సంపత్) జూన్ 12:భువనగిరి మండలంలోని గౌస్ నగర్ గ్రామ పరిధిలో యుపిఎస్ గౌస్ నగర్ పాఠశాలలో బుధవారం ప్రారంభోత్సవ వేడుక, తల్లిదండ్రుల సమావేశంను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరితా దేవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌస్ నగర్ స్పెషలాఫీసర్ అంబిక హాజరై, మాట్లాడారు. ఎర్రంబెల్లి, గౌస్ నగర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాటుగా గ్రామంలోని పుర ప్రముఖులు హాజరై తమ అభిప్రాయాలను తెలిపారు.అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ , వర్క్ బుక్స్ నోట్ బుక్స్ ను అందజేశారు. పాఠశాలకు విరాళంగా 25000 ఎలిమినేటి వెంకటరెడ్డి అందజేశారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో ఉత్తమ ప్రతిప కనబరచిన తెలుగు, సామాన్య శాస్త్రం,గణిత శాస్త్రంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరితా దేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, అంజన్ కుమార్, తాజా మాజీ ఉపసర్పంచ్ సాయి రెడ్డి పోసి రెడ్డి, శ్రీకృష్ణ గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్, గడసందుల సత్తయ్య,
పాక వెంకటేష్ యాదవ్, భూషబోయిన నరసింహ, భూష బోయిన శ్రీశైలం, గడసందుల కృష్ణ, నల్ల మాస్ కుమార్, గడసందుల మధు , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 4 వ సారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆలేరు పట్టణంలో సంబరాలు



సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 12,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 4 వ సారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా నియోజక వర్గ కేంద్రం ఆలేరు పట్టణంలోని రైల్వే గేట్ వద్ద ఆలేరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి స్వీట్లు పంపిణీ మరియు బాణాసంచా కాల్చి. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజక కో ఆర్డినేటర్ రేగు బాల నర్సయ్య, ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి సాంబిరెడ్డి ఆనంతుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగ సంతోష్, జిల్లా నాయకులు రాచర్ల నర్సింహులు, వడ్డేమాన్ వెంకటేశ్, వాసాల బిక్షపతి, కొంతం సిద్దార్థ, కుడికాలరాజీవ్, శీలం శ్రీనివాస్ రెడ్డి మచ్చ నర్సింహ గౌడ్,చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్,ముక్కేర్ల శ్రీశైలం యాదవ్,కళ్లెం బాబురావు గౌడ్, సజ్జ శేషగిరి రావు, గుండా భాస్కర్, పొలాసు వెంకన్న,, బోట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో జడ్పిటిసి మరియు ఎంపీటీసీలు పదవి విరమణ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించినారు.



సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 12.
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసి మరియు ఎంపీటీసీలు ఈరోజు ఐదు సంవత్సరాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిపాలనలో నిమగ్నమై అనేక సమస్యలు తీర్చి మండల అభివృద్ధిలో ముందుండి ఐకమత్యంతో కలిసికట్టుగా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి ఈరోజు పదవి విరమణ వీడ్కోలు సమావేశం ఘనంగా ఎంపీపీ నూతి రమేష్ రాజు ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి. ఎంపీటీసీలు. కలసి ఎంపీపీ నూతి రమేష్ రాజును శాలువాతో సన్మానం చేసినారు. ఎండిఓ. ఎండిఓ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 12.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన ప్రెస్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ రాగిరు మల్లేశం మీడియాతో మాట్లాడుతూ వలిగొండ మండలం కి దగ్గర్లో ఉన్న గ్రామాలు సుంకిశాల పులిగిల్ల గ్రామాల నుండి విద్యార్థులు వందల సంఖ్యలో వలిగొండ మండలానికి పై చదువు కోసం రావడం జరుగుతుంది రోడ్డు సరైన స్థితిలో రోడ్డు సౌకర్యం లేదు రోడ్డు గుంతలమయం రోడ్డు ఇరువైపులా గుంతలు కంపచెట్లు రోడ్డు సౌకర్యం కూడా సరిగా లేదు మరియు వారికి రోడ్డు సౌకర్యంతో పాటు వలిగొండ నుండి సుంకి శాల మీదుగా పులిగిల్ల వైపు కాటేపల్లి గ్రామం నుండి యాదగిరి గుట్టకు వెళ్లే బస్సు సౌకర్యం తక్షణమే ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వము ఈ సౌకర్యం విద్యార్థులకు ఏర్పాటు చేయలేదని అనేకసార్లు పత్రికా ద్వారా ప్రకటన ఇచ్చిన ప్రభుత్వము పట్టించుకోలేదని ఈ బస్సు సౌకర్యం గురించి స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి తక్షణమే స్పందించి విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతూ మాట్లాడినారు.

## లబ్ధిదారులందరికీ ఉచిత కరెంటు ఇవ్వాలి..

మాల మహానాడు డిమాండ్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 12,స్థానిక ఏఎంసీ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. 200 యూనిట్ లోపు ఉచిత కరెంటు లబ్ధిదారులైన కొంతమందికే ఇవ్వడం ద్వారా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి కరెంట్ బిల్ పథకం అందేలా చొరవ చూపాలని ప్రభుత్వం కోరారు. కొంతమంది అధికారుల వలన 200 యూనిట్ లోపు బిల్లును పరిగణలో తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దేగల రాజు హుస్సేన్ శ్యాంసుందర్ ఏ రాజు పేర్ల రామకృష్ణ కొంగ డిలిప్, సందీప్ సామేలు, కనకరాజు, యేసు తదితరులు పాల్గొన్నారు

# చదువుతోనే అన్ని సాధ్యం-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**సి కే న్యూస్ (సంపత్) జూన్ 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ పాటశాలలో బుధవారం రోజు ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు,జిల్లా కలెక్టర్ హన్మంథ్ కె జెండగే గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా బడి బాట కార్యక్రమ పోస్టర్,పంప్లేట్ ని ఆవిష్కరించారు.ఆ తర్వాత విద్యార్థులకు అక్షర అభ్యాసన్నీ చేయించారు.అనంతరం పాటశాల ఆవరణలో మొక్కలు నాటరు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు అందరిని అలరించాయి.ఈ సందర్భంగా బలకార్మికులను నిర్మూలించి అందుబాటులో ఉన్న పాటశాల చేర్పించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల తో నియోజకవర్గంలో ఉన్న పాఠశాలలు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ఉండాలని నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తామని తెలిపారు.పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు ఈ పోటీ ప్రపంచంలో బాధ్యతాయుతమైన క్రమశిక్షణతో కూడిన పౌరునిగా ఎదుట కోసం మీకు అతి దగ్గరగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్చాలని కోరారు.అదే విధంగా పౌష్టికాహారం తో కూడిన మధ్యాహ్న భోజనం ఉంటుందని సుశిక్షులైన గ్రాడ్యు యేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులచే ప్రత్యేక తరగతులు ఉంటాయన్నారు.సాధారణ అభివృద్ధితో పాటు వృత్తి విద్యలు సర్టిఫికెట్స్ అందజేయడం.మంచి నాణ్యమైన సన్నబియ్యం తో భోజనాన్ని విద్యార్థులకు ఈ ప్రభుత్వం అందజేస్తుందన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

- బడిబాట కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు
- ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు విద్యార్థులు సద్వినియోగం చేర్చుకోవాలి
- మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 12** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని పై స్థాయి అధికారులు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. బుధవారం పడిబాట కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి ఎంఈఓ సైదా నాయక్ లతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనీ సకాలంలో యూనిఫామ్ ను అందించినటువంటి మెప్మా సిబ్బందికి అభినందనలు తెలిపారు .మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బడి బాటలో భాగం గా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించే విధంగా కృషి చేయాలని కోరారు. ఎంఈఓ సైద నాయక్ మాట్లాడుతూకార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కావాలనే ఉద్దేశంతో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు యూనిఫామ్ ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పదో వార్డ్ కౌన్సిలర్ గుండా ఫణీ కుమారి ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, అధ్యాపక బృందం,మెప్మా సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం

# చంద్రబాబు ప్రమాణస్వీకారానికి తరలివెళ్లిన ఎన్టీఆర్ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు గుమ్మా హరి..



**ఖమ్మం / తల్లాడ జూన్ 12 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమానికి తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఎన్టీఆర్ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు గుమ్మా హరి తరలివెళ్లారు. బుధవారం తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతోపాటు ప్రమాణస్వీకార కార్యక్రమానికి విజయవాడ వెళ్లారు. గుమ్మా హరి తెదేపా పార్టీకి నమ్మిన కార్యకర్తగా, చంద్రబాబుకి వీరాభిమానిగా ఉన్నారు. గతంలో ఎన్టీఆర్ పేరు మీదగా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారానికి వెళ్లడం సంతోషంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఈ ఐదేళ్లపాటు మంచి పాలన అందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు తెదేపా నాయకులు ఉన్నారు.

# పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు.....



**తల్లాడ జూన్ 12, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ...** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో బుధవారం ఉదయం ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పంపిణీ చేశారు..

ఈ పాఠ్య పుస్తకాల పంపిణీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారుగూడెం,ప్రాథమిక పాఠశాల అన్నారుగూడెం, ప్రాథమిక పాఠశాల నిమ్మగూడెం,పాఠశాలలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులుకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిపిఎస్ పాఠశాల అన్నారుగూడెం ప్రధానోపాధ్యాయురాలు సరోజిని,సిపిఎస్ నిమ్మగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వరరావు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# గ్రామ అభివృద్ధిలో సాగర్ సిమెంట్స్ భాగస్వామ్యం అభినందనీయం

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి
- ఆరు లక్షల విలువైన వాటర్ ట్యాంకర్లు గ్రామ పంచాయతీకి అందజేత



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి ( రామయ్య) జూన్ 12:** గ్రామ అభివృద్ధిలో సాగర్ సిమెంట్స్ యాజమాన్యం భాగస్వామ్యం కావడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి అన్నారు. మఠంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మరియు సేవా కార్యక్రమాలు హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్న సాగర్ సిమెంట్ యాజమాన్యం దానిలో భాగంగానే బుధవారం 5,000 లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు వాటర్ ట్యాంక్ ట్యాంకర్లను మరియు డంపింగ్ యార్డ్ కు చెత్తను తీసుకువెళ్లే ట్రక్కును సాగర్ సిమెంట్ యాజమాన్యం మండల, గ్రామ అధికారులు గ్రామ నాయకుల సమక్షంలో వాటిని గ్రామపంచాయతీ ముందర గ్రామ పంచాయతీ అధికారులకు అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో జానకి రాములు ఎంపీఓ ఆంజనేయులు, ఏపీఎం సౌజన్య మాజీ సర్పంచ్ కొత్తపల్లి కృపానందం మాజీ ఉపసర్పంచ్ గాదె లుర్దు మరెడ్డి మత్స్యశాఖ అధ్యక్షులు తవిడబోయిన నాగేశ్వరరావు ఎంపిటిసి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపల్లి శౌరి కర్నే వెంకటేశ్వర్లు వల్లపు దాస్ మహేష్ గౌడ్ గాదే జయ భరత్ రెడ్డి ఎస్ కే జానీ పాషా భాష్యం వీరబాబు దైద రాయులు తాటికొండ పాపిరెడ్డి, మత్స్యశాఖ సెక్రటరీ చింతల వీరబాబు మల్లె బోయిన గోపయ్య, బీకాం గురవయ్య జూలు వెంకటేశ్వర్లు ఏసు మల్ల రాములు నందిపాటి రవి దగ్గుపాటి రత్నం వల్లపు దాస్ హనుమంత్ కొత్తపల్లి దానయ్య పొట్ట ఇశ్రాయేలు నందిపాటి చంద్రయ్య కస్తాల భిక్షం గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ అన్వర్, ఆర్ఎంపీ డాక్టర్ చారి మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని సాగర్ సిమెంట్స్ యాజమాన్యాన్ని అభినందించారు.

# పాలమూరుకు ఎప్పటికీ ఋణపడి ఉంటా



**- మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ రెడ్డి**
**-భూత్పూర్ మండలం అన్నాసాగర్ లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి సన్మానం**

పాలమూరు స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు బీఆర్ఎస్ నాయకులకు, ప్రజలకు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటాను అని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్ నవీన్ రెడ్డి స్పష్టం చేశారు. భూత్పూర్ మండలం అన్న సాగర్ గ్రామంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఉప ఎన్నికలలో భాగంగా ఎమ్మెల్సీగా గెలుపొందిన ఎన్. నవీన్ రెడ్డికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా నవీన్ రెడ్డి లక్ష్మీ దంపతులను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. పాలమూరు జిల్లా బీఆర్ఎస్ పార్టీకి ఎప్పటికీ కంచుకోట అని ఈ సందర్భంగా వారు అన్నారు. తెలంగాణ ఉద్యమ నేత కేసిఆర్ కు కూడా ఈ జిల్లా వెన్నుదన్నుగా నిలబడిందని ఏలాంటి పరిస్థితుల్లోనైనా కెసిఆర్ కు పట్టం కట్టడానికి ఈ జిల్లా ప్రజలు సిద్ధంగా ఉంటారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, ఇతర మాజీ ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రొపెసర్ జయశంకర్ "బడిబాట" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పాయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 12,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బావి కూనవరం గ్రామంలో ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొపెసర్ జయశంకర్ "బడి బాట" కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు, పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించినారు,ఈ సందర్భంగా పాఠశాల పిల్లలకు పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్,దుస్తులను పంపిణీ చేసి పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటినారు, అనంతరం బడి బాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల పిల్లల చేత అక్షరాలు దిద్దిచి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తుందని ,గొప్ప గొప్ప వాళ్లంతా ప్రభుత్వ బడులలోనే చదువుకుని దేశ పురోగతికి తోడ్పడ్డారని అందుకే ప్రతి ఒక్కరు తమ పిల్లలని ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని కోరిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

# మురికి కూపం కాలనీవాసులకు శాపం

- 9, 10 వ వార్డులో ఉన్న ఓపెన్ డ్రైనేజీ సమస్యను తీర్చి కాలనీ వాసుల ఆరోగ్యాలను కాపాడండి
- చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ నాయకులు ఎరుకల సాయి



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జూన్ 12:** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 9, 10 వ వార్డులో ఉన్న మాకం శివాజీ ఇంటి ముందు నుండి గంజి చంద్రశేఖర్ 100 మీటర్ల ఓపెన్ డ్రైనేజీ సమస్యను తీర్చి అక్కడ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టి కాలనీ వాసుల ఆరోగ్యాలను కాపాడాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరుకల సాయి మున్సిపల్ అధికారులను కోరారు. బుధవారం పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ.. 9, 10 వ వార్డులో ఉన్న ఈ ప్రధాన మురికి కాలువలో విష సర్పాలు కూడా మురుగు నీటిలో తిరుగుతూ కాలనీవాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. దోమల బెడదతో కాలనీవాసులు అనారోగ్యాలకు గురవుతున్నారని వెంటనే అట్టి మురికి కాలువను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టి సాఫీగా మురుగునీళ్లు వెళ్లేలా చేసి కాలనీవాసుల ఆరోగ్యాలను కాపాడాలని ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులను కోరారు.

# లక్కారం ఆదర్శ పాఠశాలలో అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

- చౌటుప్పల్ లక్కారం ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ కే దీపాజోషి




**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జూన్ 12:** చౌటుప్పల్ పురపాలక కేంద్రం లక్కారం ఆదర్శ పాఠశాల,కళాశాలలో తాత్కాలిక పద్ధతిన అవర్లీ బేసిడ్ అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కే దీపాజోషి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024- 25 సంవత్సరానికి గాను పాఠశాల,కళాశాల స్థాయిలో పిజిటి తెలుగు 1, పిజిటి కెమిస్ట్రీ 1, పిజిటి గణితం1, టీజీటీ హిందీ 2, ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. పిజిటి కెమిస్ట్రీ బోధన చేయవారు 9,10 తరగతులకు ఫిజికల్ సైన్స్ తో పాటు ఇంటర్మీడియట్ కెమిస్ట్రీ కూడా బోధించాలన్నారు. ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు పైన తెలుపబడిన ఆయా సబ్జెక్టుల్లో ఉపాధ్యాయ శిక్షణతో పాటు అర్హత కలిగి అనుభవం ఉన్న అభ్యర్థులు ఈనెల 15 లోపు దరఖాస్తులను పాఠశాలలోని సంబంధిత అధికారులకు సమర్పించాలని తెలిపారు. ఉపాధ్యాయుల నియామకం డెమో ద్వారా ఎంపిక చేయబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ ను కలిసిన గోపి గౌడ్..



**ఖమ్మం / తల్లాడ జూన్ 12 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ను గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ మాజీ బీసీ సెల్ అధ్యక్షులు రావుల గోపి గౌడ్ కలిశారు. బుధవారం వైరాలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా ఇటీవల నామినేటెడ్ పదవి పొందిన నూతి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ పుల్లయ్య, తదితరులు ఉన్నారు.

# కంచే చేను మేస్తే... మత్స్య శాఖలో రాజ్యమేలుతున్న అవినీతి

**బాహాటంగానే డబ్బులు అడుగుతున్న మత్స్యశాఖ అధికారులు**

**ఒక్కొక్క సంఘం ఏర్పాటు చేయాలంటే 50 వేల రూపాయల వరకు చెల్లించుకోవాల్సిన పరిస్థితి**

**ఒకే గ్రామంలో రెండో సొసైటీలు ఎలా చేస్తారు అది ఎంతవరకు సాధ్యం**

**చెరువుల వేలం ఇతర కులస్తులతో నిర్వహిస్తున్న మత్స్యశాఖ అధికారులు**

**రంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికారిని పై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని ప్రభుత్వం**

**గతంలో మత్స్యశాఖ పై విజిలెన్స్ విచారణ జరిగినట్లు సమాచారం**

**ఆరోపణలు చేస్తున్న మత్స్య సహకార సంఘాల సభ్యులు**

సీ కే న్యూస్ : గత ప్రభుత్వం పేదల ఆర్థిక స్వావలంబన కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది అందులో భాగంగానే కులవృత్తులు అంతరించిపోకుండా వారికి ఆర్థిక చేయూతను కల్పిస్తూ కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ఆదాయ సమూపార్జన వైపు అడుగులు వేయించింది. అయితే ఈ కులవృత్తులలో భాగంగా చెరువులపై ఆధారపడిన ముదిరాజ్, బెస్త కులస్తులను చేపల పెంపకం ద్వారా ఆర్థికంగా చేయూత అందించాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని ప్రారంభించింది. అయితే ఈ పథకంలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని ఎన్ని ఆరోపణలు వినిపిస్తున్న వాటిని పట్టించుకున్న నాథుడే లేడనే విమర్శలు కూడా బహిరంగంగానే వినిపిస్తున్నాయి. కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్ము లబ్ధిదారుల చేతికి అందకుండా అవినీతి అధికారుల పాలు అయినట్లు పత్రికల్లో ఎన్ని కథనాలు ప్రచురించిన ఉన్నతాధికారులకు గానీ ప్రభుత్వ పెద్దలకు గాని చీమ కుట్టినట్లయినా లేకపోవడం ఆ అధికారులకు కూడా ఈ అవినీతి సొమ్ములో వాటాలు ఉన్నట్లు బాహాటంగానే విమర్శిస్తున్న వారు ఎంతోమంది మొదటగా గత ప్రభుత్వం కొన్ని నిబంధనలు పెట్టి సంఘాలను ఏర్పాటు చేసి మత్స్యశాఖ సహకార సంఘంతో భాగస్వామ్యం చేయాలని సూచించింది కానీ అందుకు విరుద్ధంగా జిల్లా మత్స్యశాఖ అధికారిని వ్యవహరించిన తీరు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది ఏదైనా సొసైటీ ఏర్పాటైన మూడు నెలల్లోపు ఎన్నికలు నిర్వహించాలనే నిబంధనలు ఉన్న వాటిని ఎందుకు అమలు చేయడం లేదో ఆ అధికారినికే తెలియాలి.

**57 సంఘాలకు ఎన్నికలు నిర్వహించలేకపోవడంలో ఆంతర్యం ఏమిటి**








కొత్తగా మత్స్య సహకార సంఘం ఏర్పాటు చేయాలంటే కమిషన్ ఇవ్వాల్సిందే ఇవ్వకపోతే అసలు పనే జరగదు. గతంలో ఒక సహకార సంఘం ఏర్పాటు చేయాలంటే ఆ చెరువు ఎఫ్ టి ఎల్ విస్తీర్ణం చెరువు 22 ఎకరాల ఉండి తీరాలి దానికి 11 మంది సభ్యులు ఉంటేనే సహకార సంఘంగా ఏర్పాటు అవుతుంది. ఈ నిబంధనలతో కొంతమందికే లాభం జరుగుతుందని గ్రహించిన గత ప్రభుత్వాలు. మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ సంఘాలకు, మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు కొత్తగా ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించింది. తద్వారా రంగారెడ్డి జిల్లాలో నూతనంగా 100 సంఘాలు ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని 27 మండలాల గాను సుమారు 500 గ్రామాల్లో ముదిరాజులు బెస్త కులస్తులు ఉన్నారు ఈ గ్రామాల్లో సుమారు 250 సంఘాలకు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. కానీ 1084 సంఘాలు మాత్రమే ఏర్పాటు చేశారు అదేవిధంగా సంఘం ఏర్పడిన మూడు నెలల లోపు ఎన్నికల నిర్వహించాల్సి ఉంటుంది కానీ నిబంధనకు విరుద్ధంగా ఇప్పటివరకు జిల్లా మత్స్యశాఖ అధికారులు ఆ దిశగా అడుగులు వేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మత్స్యకారులను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం మూడు పథకాలను ప్రవేశపెట్టింది

1.నీలి విప్లవం,2. రాష్ట్రీయ కృషి విజ్ఞాన యోజన,3. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన. ఈ మూడు పథకాలలో కలిపి సుమారు ఐదు కోట్ల రూపాయల వరకు అవినీతి జరిగినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి

ఇప్పటివరకు ఎలాంటి విచారణ జరగడం లేదంటే పై స్థాయి అధికారులు వీరికి ఎంత సహకరిస్తున్నారో అర్థం అవుతుంది అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీలో భాగంగా సమీకృత మత్స్య అభివృద్ధి పథకాన్ని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 1000 కోట్ల రూపాయలతో ప్రారంభించింది.

ఈ పథకంలో కూడా భారీ అవినీతి జరిగినట్లు ఆరోపణలు వినిపించిన పట్టించుకున్న నాథుడే లేడు గతంలో మత్స్యకార సంఘం నాయకులు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కి మరియు మత్స్య శాఖ కమిషనర్ కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని మత్స్య శాఖ సహకార సంఘాలు ఆరోపిస్తున్నాయి. గతంలో ఉచిత చేప పిల్లల పంపిణీ లో భాగంగా నాణ్యతలేని చేప పిల్లలను పంపిణీ చేశారని అవి సరైన బరువు రాక మత్స్యకారులు నష్టపోతున్నారని చివరకు చెరువుల కౌలు కూడా చెల్లెలించలేని స్థితిలో మత్స్యకారులు ఉన్నారని ఆవేదం వ్యకం చేస్తున్నారు. ప్రభుత్వం వందల కోట్లు మత్స్య కార అభివృద్ధికి కేటాయిస్తున్న అది ఇప్పటివరకు అందని ద్రాక్ష గానే మిగులుతోందని అధికారులు మాత్రం అవగాహన సదస్సులు ప్రారంభోత్సవాల పేరిట బిల్లులు పెట్టి భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని సంఘం నాయకులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మత్స్య శాఖలో ఏ పని కావాలన్నా ప్రత్యక్షంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి వీరికి ఫోన్ పే, గూగుల్ పే ల రూపంలో చెల్లించిన ఆధారాలు కూడా మత్స్య సహకార సంఘం నాయకుల దగ్గర ఉన్నాయంటే పరిస్థితి ఎంత దిగజారిందో చెప్పకనే చెప్పవచ్చు. కనీస అవగాహన కూడా లేకుండా డబ్బులకు కక్కుర్తి పడి ఒకే గ్రామంలో రెండు మత్స్యకార సొసైటీలు చేసి వేల రూపాయలను వసూలు చేస్తున్నారని మత్స్యకారులు లబోదిబోమంటున్నారు. సొసైటీలు లేని గ్రామాల్లో చెరువులపై ఆధారపడిన ముదిరాజ్ బెస్త కులస్తులను పిలిచి చెరువులను వేలం వేయాల్సి ఉంటుంది కానీ నిబంధనలకు విరుద్ధంగా ఇతర కులస్తులతో చెరువుల వేలం నిర్వహించి దొరికిన కాడికి దోచుకుంటున్నారని తద్వారా చేపలనే నమ్ముకున్న ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నారని ఏ అధికారి దృష్టికి తీసుకెళ్లిన మాకు సరైన న్యాయం జరగడం లేదని ఇటు సొసైటీలు వేయక అటు చెరువులపై న్యాయం జరగక రెండు విధాల నష్టపోతున్నారు. రంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికారిని పై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఉన్నతాధికారులు గాని ప్రభుత్వ పెద్దలు గాని చర్యలు తీసుకోకపోవడం గమనార్హం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొర్రెల మేకల పంపిణీ పై 700 కోట్ల అవినీతి జరిగిందని అలాగే మత్స్య శాఖలో అవినీతి జరిగిందని చెప్పేంతవరకు కూడా కిందిస్థాయి అధికారులకు ఆ విషయం తెలియలేదంటే అవినీతి ఊడలు ఎంత లోపలికి వెళ్లాయి అర్థం చేసుకోవచ్చు

# రంగస్థల కళాకారులు శ్రీ కె శ్రీనివాస్ రెడ్డికి జాతీయస్థాయి బంగారు నంది పురస్కారం



సీ కే న్యూస్ :షాద్ నగర్ పట్టణంలోని జియాన్ ఎయిడెడ్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నటువంటి శ్రీ కె శ్రీనివాస రెడ్డికి గత కొన్ని దశాబ్దాలుగా పౌరాణిక నాటక రంగంలో అనేక పాత్రలు పోషిస్తూ దుర్యోధనుడిగా, భస్మాసురుడిగా, తానేషా ప్రభువు, గా భవానీ శంకర్ గా, విశ్వామిత్రుని, గా మొదలగు పాత్రలలో కలను ప్రదర్శిస్తూ., చదువుకునే రోజుల నుండే కళాశాలలో సాంఘిక నాటకాలలో పాల్గొంటూ విద్యార్థులలో సామాజిక చైతన్యం తీసుకొచ్చారు. నాలుగు దశాబ్దాలుగా కళా రంగంలో నైపుణ్యం ప్రదర్శిస్తూ జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి అనేకమైన బహుమతులను అవార్డులను పొందడం జరిగింది.

శ్రీనివాస్ రెడ్డి ముఖ్యంగా మహబూబ్ నగర్ టౌన్ హాల్, గద్వాల కళానిలయం, హైదరాబాదులోని రవీంద్ర భారతి, తిరుపతి, అలంపూర్ జోగులాంబ ఆలయ ప్రాంగణం, గుంటూరు, కర్నూలు, అనంతపూర్, కురుమూర్తి దేవస్థానం, ఇలా మొదలగు ప్రముఖ పుణ్యక్షేత్రాలు, ముఖ్య పట్టణాలలో ప్రదర్శనలు చేస్తూ దాదాపు 100కు పైగా నాటక ప్రదర్శనలు ఇచ్చి ఎందరో ప్రముఖ కళాకారులు ప్రముఖ ప్రజా నాయకులచే మన్ననలు పొంది నేటికీ కూడా షాద్ నగర్ పట్టణ కేంద్రంగా శ్రీ వాణి సంస్కృతిక సంస్థకు అధ్యక్షుడిగా సేవలందిస్తూ అనేకమైనటువంటి నాటక ప్రదర్శనలు నిర్వహించారు.,

నేటికీ నిర్వహిస్తూనే ఉన్నారు, ఈ క్రమంలో పౌరాణిక నాటకంలో వారు ప్రదర్శిస్తున్నటువంటి కళలను గుర్తించి పౌరాణిక విభాగంలో వారు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి శ్రీవాణి సాంస్కృతిక సంస్థ ద్వారా అందిస్తున్నటువంటి సేవలను గుర్తించి జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ హైదరాబాద్ వారు జాతీయస్థాయిలో 20 మంది కళాకారులని ఎంపిక చేయడంలో భాగంగా శ్రీనివాస రెడ్డి గారిని కూడా ఎంపిక చేసి జాతీయస్థాయి బంగారు నంది అవార్డుని ప్రకటించారు.

ఈ క్రమంలో తేదీ జూన్ 9 ఆదివారం రోజున హైదరాబాద్ లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఈ యొక్క బంగారునంది పురస్కారాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీవాణి సాంస్కృతిక సంస్థ గౌరవ అధ్యక్షులు కళాబంధు శ్రీ బండారి రమేష్ మరియు శ్రీవాణి సాంస్కృతిక సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో శ్రీవాణి సంస్థ పౌరాణిక నాటక గురువు శ్రీ కే మనోహరా చారి, సంస్థ ప్రధాన కార్యదర్శి కే ఎల్ ఎన్ కన్న, కోశాధికారి ఎస్ గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏ పరంధాములు గౌడ్, బి కుమార్, ఏ ప్రబలింగం, విద్యాసాగర్ రెడ్డి, ఆర్ సురేందర్, జి వెంకటేష్, కే రఘురాం చారి, సురేష్, గౌరీ శంకర్, గణేష్, బాలకృష్ణ, ఇస్తారయ్య, శ్రీకాంత్ చారి, పవన్ కుమార్, తదితరులు పాల్గొని కే శ్రీనివాస్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించి అభినందించారు.

# వ్యాధితో తల్లి అయోమయంలో పిల్లలు

- మానవ దృపంతో పిల్లను కాపాడండి
- వ్యాధి వచ్చిందని ఇంట్లో నుండి గెంటి వేత
- ఆరోగ్యము క్షీణించి మంచానికే పరిమితంతల్లి
- పిల్లల్ని చదివించండి అంటూ మహిళా వేడుకోలు





సీ కే న్యూస్ :కన్నీళ్ళని ఏ భాషలోకి అనువదించినా విషాదం మూర్తీభవించిన స్త్రీయే సాక్షాత్కరిస్తుంది అని ఓ కవి అన్నట్టు ప్రస్తుతం ఓ మహిళ పరిస్థితి ఉంది.రాతి హృదయంలో ఆమే కన్నీరు నదిలా నిరంతరం ప్రవహిస్తూనే ఉంది.ఎందుకంటే తాను చీకట్లో కలసిపోకముందే తన పిల్లలకు వెలుగు నింపాలన్నదే ఆమే చివరి కోరిక. ఆ తల్లి బాధను చూస్తే ఎవ్వరికైనా కళ్లు చెమ్మగిల్లకుండా ఉండవు.ఆమే పేరు జంగమ్మ చిన్నతనంలోనే పెళ్ళైంది.కలకాలం తోడుగా ఉంటాడనుకున్న భర్త భిక్షపతి మధ్యలోనే తనువుచలించాడు.తన చేతనైనంత మేరకు భారమైన కుటుంభ పోషణతో జీవనం సాగిస్తున్న ఆమే ఓ వ్యాది కాటేసింది.ఇంతా ఇంతా వ్యాధి ముదిరి మరణం అంచున కూర్చున్న ఆమెకు ఈ వ్యాధి తనను తినేస్తున్నది అనే బాధ కన్న తన పిల్లలు ఎక్కడ అనాథలై పోతారనే బాధనే ఎక్కువైంది.ఇంకిపోయిన లోతు కళ్లతో ఎవ్వరైన దాతలు రాకపోతారా అనుకుంటూ ఓ చిన్న గుడిసలో ముడుచుకుని కూర్చున్న ఆమెను ఆదుకునే వాళ్లు ఉన్నారా...??

కొంగరు జంగమ్మ గత కొన్నేళ్ల కిందట వివాహం జరిగింది భర్త చనిపోవడంతో ఫరూఖ్ నగర్ మండలం విట్యాల గ్రామానికి చెందిన బిక్షపతిని వివాహం చేసుకుంది వీరికి ఇద్దరు పిల్లలు సాయి(12), దివ్య (9)ఉన్నారు.రెండో భర్త చనిపోవడంతో జంగమ్మ చేగుర్ తల్లిగారి గ్రామంలో కూలీ పని చేసి జీవనం కొనసాగిస్తుంది దీంతో నాలుగు నెలల కిందట వ్యాధి సోకడంతో ఐదు రోజుల కిందట కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారు ఇంట్లో నుంచి గెంటి వేసిన సంఘటన షాద్ నగర్ నియోజక వర్గం నందిగామ మండలం చేగురు గ్రామంలో చోటు చేసుకుంది.నిలువ నీడ లేక తిరుగుతూ తిరుగుతూ కాలనడకన జంగమ్మ పిల్లలు తీసుకొని రామేశ్వరానికి వెళ్ళింది.వాతావరణం అనుకూలించకపోవడంతో అక్కడే సత్రంలో ఉంటుంది. పూర్తిగా ఆరోగ్యం క్షీణించడంతో చుట్టుపక్కల ఉన్నవాళ్లు ఆమె ఆరోగ్య పరిస్థితి గమనించి ఆహరం అందిస్తున్నారు.ఆమె దగ్గరికి వచ్చిన ప్రతి ఒక్కరితో నేను బ్రతకను చనిపోతాను నా పిల్లల్ని బాగా చదివించండి అని ప్రతి ఒక్కరిని ప్రాధేయపడుతూ గోరున విలపిస్తుంది. జంగమ్మ ఆరోగ్యము క్షీణిస్తుండడంతో పిల్లల ఇద్దరు అనాథలు అయ్యే పరిస్తితి ఉంది.మానవతా దృక్పథంతో పిల్లల్ని చదివించాలని స్థానికులు చెబుతున్నారు.

# లక్ష్యాలను స్వయం కృషితో సాధించాలి.....







- జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే

సి కే న్యూస్ (సంపత్) జూన్ 12:లక్ష్యాలను స్వయం కృషితో సాధించాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు.బుధవారం నాడు ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో పదికి పది (10/10) జిపిఎ సాధించిన ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన 68 మంది విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా కలెక్టరు మెమొంటోలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులు, విద్యార్థులతో మాట్లాడుతూ.... ఈరోజు జరుగుతున్న ఈ కార్యక్రమం రాబోయే విద్యార్థినీ విద్యార్థులకు స్పూర్తిగా ఉంటుందని, పదికి పది సాధించిన ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు అందిసున్నానని అన్నారు.మీకు నేర్పించిన దానిని మీరు వ్రాయబట్టే ఇది సాధ్యమైందని, మీరు కాలేజీలకు వెళతారు కాబట్టి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అక్కడ కూడా మీలా ప్రతిభ కలిగిన వారు వస్తారు, అందులో సరైన వారిని స్నేహితులుగా ఎంచుకోవాలని, మీరు తల్లిందండ్రులకు దూరంలో వుంటారు కాబట్టి మొబైల్స్ ఫోన్లపై నియంత్రణ ఉండాలని, వ్యక్తిత్వ వికాసంపై శ్రద్ద పెట్టాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ పై దృష్టి సారించాలని అన్నారు.మీరు నచ్చిన రంగాలలో అభివృద్ధి చెందాలని,విజయం సాధించడానికి లక్ష్యాలను ఏర్పరచుకోవాలని,స్వయం కృషితో సాధించాలని ఉద్బోధించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అధిక ప్రాధాన్యతనిస్తున్నదని, ప్రభుత్వ పాఠశాలల్లో బడి బాట కార్యక్రమాల ద్వారా పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న వసతుల పట్ల అందరికి అవగాహన కలిగిస్తున్నట్లు, అలాగే యూనిఫామ్స్,బుక్స్ అందిస్తున్నట్లు తెలియచేస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా పదికి పది జిపిఎ సాధించడానికి ఉపాధ్యాయులు పనిచేసున్నారని అన్నారు.విద్యార్థులలో ఉత్సాహం నింపడానికి ఇండియన్ రెడ్స్ సంస్థ చొరవ తీసుకొని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు మాట్లాడుతూ..ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ప్రజల ఆరోగ్యానికి ఒక చిహ్నంగా నిలిచిందని, స్వచ్ఛందంగా నిష్పక్షపాతంగా ఒక జీవితాన్ని ప్రసాదించాలనే ఉద్దేశ్యంతో మానవతా వాదాన్ని చాటేలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని, అందులో భాగంగా విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి పనులు చేపట్టడం ప్రశంసనీయమని అన్నారు. పదికి పది సాధించిన 68 మందిలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 31 మంది విద్యార్థినీ విద్యార్థులు అందరికీ మార్గదర్శకంగా నిలిచారని, అందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఇది స్పూర్తివంతమైన కార్యక్రమమని, 31 మంది ప్రభుత్వ




పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పదికి పది సాధించడం హర్షనీయమని అన్నారు. పిల్లల అభిరుచి బట్టి ఆయా రంగాలలో రాణించేలా చూడాలని, వారు రాణించే రంగాలలోనే ఎదుగుతారని, అనేక అవకాశాలున్నాయని, పిల్లలను ప్రోత్సహించాలని కోరారు.కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ స్టేట్ మెంబర్ ఆర్.మహేందర్రెడ్డి, రెడ్డిస్ జిల్లా ఛైర్మన్ జి .లక్ష్మినర్సింహ్మారెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డివిజన్ చైర్మన్ సద్ది వెంకటరెడ్డి, డైరెక్టర్లు కొడాలి వెంకటేశ్, జంపాల అంజయ్య, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమంలో వృద్ధులకు, వికలాంగులకు అన్నదానం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 12,భద్రాచలంలోని సరోజినీ అనాధ వికలాంగుల వృద్ధాశ్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిసి సంఘం ప్రధాన కార్యదర్శి బెజ్జంకి కనకాచారి కుటుంబ సభ్యులతో కలిసి తన తల్లి బెజ్జంకి ధనలక్ష్మి పదవ వర్ధంతి సందర్భంగా భద్రాచలంలో గల సరోజినీ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. నిరుపేద, అనాధ,వృద్ధులకు తన వంతు సహాయం చేయాలనే మానవతా దృక్పథంతో తన తల్లి పదవ వర్ధంతిని అనాధ ఆశ్రమంలో అన్నదానం చేసినట్లు కనకాచారి తెలిపారు.అంతేకాకుండా తన తల్లి వర్ధంతిని వృద్ధులకు, అనాధలకు ఆకలి తీర్చేందుకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో గోవిందు వెంకటేశ్వర్లు,ఆకుల రఘు, హరింద్రా చారి,మచ్చా సురేష్, కిరణ్, వృద్ధాశ్రమ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు..

# నా ప్రతి పనిలో అతడి సపోర్ట్ ఉంటుంది : రష్మిక



నేషనల్ క్రష్ రష్మిక మందన్న పాన్ ఇండియా స్టార్ హీరోయిన్ గా దూసుకు పోతుంది. యానిమల్ సినిమా తర్వాత బాలీవుడ్ లో కూడా రష్మిక వరుసగా ఆఫర్లు దక్కించుకుంటున్నట్లుగా సమాచారం అందుతోంది. ప్రస్తుతానికి సౌత్ లో వరుసగా పెద్ద సినిమాల్లో చేస్తున్న రష్మిక ముందు ముందు భారీ చిత్రాల్లో నటించేందుకు రెడీ అవుతోంది. తాజాగా ఒక బాలీవుడ్ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్మిక మందన్న మాట్లాడుతూ తనకు విజయ్ దేవరకొండతో ఉన్న సాన్నిహిత్యం మరియు స్నేహం గురించి చెప్పుకొచ్చింది. గతంలో పలు సార్లు వీరిద్దరి ప్రేమ మరియు పెళ్లికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున వచ్చిన విషయం తెల్సిందే. మరోసారి తామిద్దరం మంచి స్నేహితులం అంది.ఒకా రష్మిక మాట్లాడుతూ... విజయ్ నేను కెరీర్ లో కలిసి ఎదుగుతున్నాం. నేను చేసే ప్రతి పనిలో కూడా విజయ్ సపోర్ట్ ఉంటుంది. నేను చేసే ప్రతి పనికి విజయ్ సలహాలు తీసుకుంటూ ఉంటాను. ఏది మంచి ఏది చెడు అనే విషయాల్లో విజయ్ కి క్లారిటీ ఉంటుంది. అందుకే నాకు ప్రతి విషయంలో కూడా విజయ్ సపోర్ట్ ఉంటుంది.నా వ్యక్తిగత జీవితంలో కూడా విజయ్ సపోర్ట్ చాలా ఎక్కువ. అందరి కంటే కూడా ఎక్కువగా నా నిర్ణయాలను సమర్థిస్తూ, నాకు మద్దతుగా విజయ్ నిలుస్తాడు. అందుకే నాకు విజయ్ అంటే గౌరవం, విజయ్ తో తాను చాలా ఫ్రీగా ఉండగలుగుతాను అంది. ఒక వైపు ఇద్దరం మంచి స్నేహితులం అంటూనే మరో వైపు విజయ్ అంటే నాకు చాలా స్పెషల్ అంటూ చెప్పడం ద్వారా అర్థం ఏంటి అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో మరోసారి రష్మిక మందన్న యొక్క వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

## షామా సికిందర్ క్లిక్‌లను తిప్పికొట్టండి



## నేహా శెట్టి చీర గ్లామర్, నీలి సొబగుల స్ప్లాష్



# బిజినెస్‌మేన్‌ని పెళ్లాడుతున్న బంగారం



పవన్ కల్యాణ్ సరసన 'బంగారం' చిత్రంలో నటించిన మీరా చోప్రా క్యూట్ లుక్స్ హాట్ కంటెంట్ కి యువతరం హృదయాలు బ్రేకయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో బిజినెస్ మేన్ హృదయాన్ని దోచేసింది ఈ అమ్మడు. అతడు తన చిన్ననాటి స్నేహితుడు అని తెలిసింది. తాజా సమాచారం మేరకు మీరా చోప్రా తన చిరకాల ప్రియుడిని జైపూర్‌లో వివాహం చేసుకోబోతున్నట్లు సమాచారం. ఈ జంట మూడేళ్లుగా డేటింగ్‌లో ఉన్నారని కథనాలొచ్చాయి.

మీరా పెళ్లి వచ్చే నెలలో పింక్ సిటీలో మార్చి 11, 12 తేదీల్లో జరగనుంది. ఇప్పటికే సన్నాహాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. మూడేళ్లుగా రిలేషన్‌షిప్‌లో ఉన్న తన వ్యాపారవేత్త బాయ్‌ఫ్రెండ్ ఎవరనేది ఇంకా వెల్లడించనప్పటికీ ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించినందున ఫ్యాన్స్ లో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం పెళ్లికి సంబంధించిన విశేషాలను గోప్యంగా ఉంచారు. అయితే సన్నాహాలు మాత్రం శరవేగంగా జరుగుతున్నాయి.

ఇంతకుముందు ఓ ఇంటర్వ్యూలో ప్రియాంక చోప్రా, ఆమె భర్త నిక్ జోనాస్‌ను వివాహానికి ఆహ్వానిస్తారా? అని మీరా చోప్రాను ప్రశ్నించగా.. వారికి ముందస్తు కట్టుబాట్లు లేకపోతే కచ్చితంగా ఉత్సవాలకు హాజరవుతారని వెల్లడించింది మీరా. గత సంవత్సరం పరిణీతి చోప్రా తన చిరకాల ప్రియుడు రాఘవ్ చద్దాను సెప్టెంబర్ 24న ఉదయపూర్ లీలా ప్యాలెస్‌లో పెళ్లాడింది. ఈ పెళ్లి సన్నిహిత కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో ఘనంగా జరిగింది. ప్రియాంక చోప్రా ఈ పెళ్లికి హాజరు కాలేకపోయింది.

మీరా చోప్రా బంగారం తర్వాత పలు తెలుగు చిత్రాల్లో నటించింది. కానీ సరైన సక్సెస్ రాలేదు. దాంతో ఇరుగు పొరుగు భాషల్లోను నటిగా కొనసాగింది. 1920 లండన్, గ్యాంగ్ ఆఫ్ గోస్ట్స్, సెక్షన్ 375 వంటి బాలీవుడ్ చిత్రాల్లో నటించింది. 38 ఏళ్ల మీరా చోప్రా చివరిగా %బు% చిత్రం సఫెద్ (2023)లో కనిపించింది.